RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | గురువారం, ఏప్రిల్ 30, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 23 | పేజీలు: 8 | వెల : రూ.1



మోదీ హైదరాబాద్ సభకు 'జనాగ్రహ సభ'గా నామకరణం

## కవితకు 'టీఆర్ఎస్' షాక్.. పార్టీ పేరును రిజిస్టర్ చేయవద్దని ఈసీకి లేఖ!



ఈసీకి తెలంగాణ రాజ్య సమితి అధ్యక్షుడి లేఖ

2023లోనే తెలంగాణ రాజ్య సమితి (టీఆర్ఎస్)ని రిజిస్టర్ చేయించినట్లు వెల్లడి

టీఆర్ఎస్ పేరుతో మరో పార్టీని రిజిస్టర్ చేస్తే తనకు నష్టం జరుగుతుందని వెల్లడి




## తెలంగాణలో రిటైర్డ్ ఉద్యోగులకు రూ.1,000 కోట్ల బకాయిలు విడుదల

2025 అక్టోబర్ వరకు ఉన్న పెండింగ్ బకాయిలు క్లియర్ చేసిన ప్రభుత్వం

నిధులు విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ

భవిష్యత్తులో చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు నిర్ణయం

## అన్న ప్రేమ వ్యవహారం.. మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు

అన్నపై ప్రియురాలు ఇచ్చిన వేధింపుల కేసులో చెల్లెలి పేరు

ధారూరులో అద్దె గదిలో ఉరేసుకుని బలవన్మరణం





# శభాష్... లోకేశ్ వర్కింగ్ స్టయిల్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు

టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేశ్

లోకేశ్‌ను అభినందించి, ది పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన చంద్రబాబు

సీనియర్లు, జూనియర్ల కలయికతో నూతన కమిటీల కూర్పు

ప్రతిపక్షంపై తీవ్ర విమర్శలు, క్రమశిక్షణతో మెలగాలని నేతలకు సూచన

రాష్ట్ర పునర్నిర్మాణం, సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించామని వెల్లడి

తెలుగుదేశం పార్టీలో నూతనోత్సాహం నింపుతూ, భవిష్యత్ కార్యాచరణకు స్పష్టమైన సంకేతాలిస్తూ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, లోకేశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "శభాష్ లోకేశ్" అంటూ ఆయన పనితీరును కొనియాడారు. కేవలం పర్మిషన్లతో కాదని, పనితోనే పదవులు వస్తాయని నిరూపించారని ప్రశంసించారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్రబాబు... పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ లోకేశ్ ప్రతిభ, పట్టుదలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లోకేశ్ అత్యంత కీలక పాత్ర పోషించారు. కార్యకర్తలను నిరంతరం చైతన్యవంతం చేశారు. అధికారంలోకి వచ్చాక పార్టీని మరింత ముందుకు నడిపిస్తున్నారు. కార్యకర్తల సంక్షేమం నుంచి శిక్షణా తరగతుల వరకు అన్ని బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈరోజు ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు

(మిగతా 2వ పేజీలో)

# తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు సీఎం గ్రీన్‌సిగ్నల్

## 150 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి ఆమోదం



100 టీఎంసీల నీటిని ఎల్లంపల్లికి మళ్లించే లక్ష్యం

మహారాష్ట్రతో తక్షణ చర్చలకు అధికారులకు ఆదేశాలు

కేంద్ర సహకారంతో అనుమతులు సాధించాలనే వ్యూహం

తక్కువ వ్యయంతో గ్రావిటీ ద్వారా నీటి తరలింపుపై దృష్టి

మేడిగడ్డ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలన్న సీఎం ఆదేశం

హైదరాబాద్: ప్రాణహిత--చేవెళ్ల పథకానికి కొత్త ఊపిరి పోస్తూ ఆదిలాబాద్ జిల్లాలోని తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 150 మీటర్ల ఎత్తుతో నిర్మాణం చేపట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుమతి ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 100 టీఎంసీల నీటిని ఎల్లంపల్లి వైపు మళ్లించే అవకాశముందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. నిర్మాణం వల్ల పొరుగు రాష్ట్రం మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువగా ఉంటుందని అంచనా వేస్తూ, అవసరమైతే పరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వంతో తక్షణ చర్చలు ప్రారంభించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ అంశంపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో నీటిపారుదల, వ్యవసాయ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రాజెక్టు నిపుణులు పాల్గొన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలు, నీటి వినియోగ సామర్థ్యం, వ్యయ అంచనాలు తదితర అంశాలపై కన్సల్టెన్సీ సంస్థ సమగ్ర నివేదికను సమర్పించింది. వివిధ ఎత్తులపై నిర్మాణం చేస్తే కలిగే లాభనష్టాలను వివరించిన అనంతరం, 150 మీటర్ల ఎత్తు ఉత్తమ ఎంపికగా నిపుణులు సూచించారు. మునుపటి ప్రణాళికల ప్రకారం ఈ ప్రాంతంలో 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణం ప్రతిపాదించబడింది. అయితే కాళేశ్వరం పునర్వ్యవస్థీకరణ తర్వాత నీటి మళ్లింపును తగ్గిస్తూ ప్రాజెక్టు రూపురేఖలు మారాయి. ప్రస్తుతం మళ్లీ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా పాత నిర్మాణాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాల్వలు, మౌలిక వసతులను ఉపయోగించుకునేందుకు ఈ కొత్త ప్రతిపాదన ఉపయుక్తంగా ఉంటుందని అధికారులు వివరించారు. ప్రాజెక్టు అమలుతో ఆదిలాబాద్‌తో పాటు పరిసర మెట్టప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందుబాటులోకి వస్తాయని

(మిగతా 2వ పేజీలో)



## ఇక నుంచి నేను మంచివాడిగా ఉండబోను

:: రైఫిల్ పట్టుకుని ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక!

చర్చల విషయంలో ఇరాన్ సరిగ్గా వ్యవహరించడం లేదని విమర్శ

అణు ఒప్పందం ఎలా చేసుకోవాలో వారికి తెలియడం లేదని వ్యాఖ్య

ఈ విషయంలో వారు తెలివిగా వ్యవహరిస్తే బాగుంటుందన్న ట్రంప్

# కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ సమర శంఖం

డిక్లరేషన్ల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలనే నిర్ణయం

మే 6న వరంగల్, 9న హైదరాబాద్‌లో కీలక సమావేశాలు

కాంగ్రెస్ సభల చోట్లే ప్రతిస్పందన సభల వ్యూహం

క్షేత్రస్థాయిలో పోరాటాలకు పార్టీ సన్నద్ధం

రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా కార్యాచరణ వేగం

సభ్యత్వ నమోదు, కమిటీలు, శిక్షణపై సమాంతర దృష్టి



హైదరాబాద్: సంస్థాగత బలోపేతానికి ప్రాధాన్యత ఇస్తూనే ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటాలను మరింత ఉధృతం చేయాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఇటీవల జరిగిన సమావేశాలు, పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల తర్వాత ఏర్పడిన ఉత్సాహంతో ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా కార్యాచరణను వేగవంతం చేస్తోంది. ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన డిక్లరేషన్ల అమలుపై ప్రభుత్వం నిలదీయాలని వ్యూహరచన చేపట్టింది. ఈ క్రమంలో కాంగ్రెస్ డిక్లరేషన్ సభలు జరిగిన ప్రాంతాలనే లక్ష్యంగా చేసుకుని అక్కడే ప్రతిస్పందన సమావేశాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తొలి విడతగా మే 6న వరంగల్‌లో రైతు డిక్లరేషన్ అమలుపై (మిగతా 2వ పేజీలో)




# బెంగాల్‌లో హోరాహోరీ!

ఎగ్జిట్ పోల్స్ అంచనాల్లో తీవ్ర గందరగోళం

దీదీదే ఆధిపత్యమని కొన్ని.. కమలమే ముందంటూ మరికొన్ని

తమిళనాడులో స్టాలిన్‌కు మళ్లీ అవకాశం అంటున్న సర్వేలు

కేరళలో మార్పు గాలులు.. కాంగ్రెస్ కూటమికే జోరు

అస్సాం, పుదుచ్చేరిలో ఎన్డీయేకు అనుకూల సంకేతాలు

ఐదు రాష్ట్రాల్లో ఫలితాలపై ఉత్కంఠ పరాకాష్టకు

న్యూఢిల్లీ: ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే వెలువడిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ నేత మమతా బెనర్జీకి గెలుపు ఖాయం అంటూ కొన్ని సర్వేలు స్పష్టం చేయగా, మరికొన్ని మాత్రం భారతీయ జనతా పార్టీ ఈసారి ఆధిక్యం సాధిస్తుందని అంచనా వేయడంతో స్పష్టత కరువైంది. దశాబ్ద కాలంగా

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ ఆఫ్ ప్రజలు

గురువారం, ఏప్రిల్ 30, 2026

# తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు సీఎం గ్రీన్‌సిగ్నల్



ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా శ్రీపాద ఎల్లంపల్లి జలాశయానికి గురుత్వాకర్షణ పద్ధతిలో నీటిని తరలించే అవకాశం ఉండటం వల్ల విద్యుత్ వ్యయం తగ్గుతుందని పేర్కొంటున్నారు. దీంతో వ్యవసాయ రంగానికి దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందని అంచనా. అయితే ఈ ప్రాజెక్టు అమలులో ప్రధాన అడ్డంకిగా మహారాష్ట్ర అనుమతి నిలుస్తోంది. గత చర్చల్లో 148 మీటర్ల వరకు మాత్రమే ఆ రాష్ట్రం అంగీకరించినట్లు సమాచారం. అందువల్ల మధ్యమార్గంగా 150 మీటర్ల ఎత్తును ప్రతిపాదిస్తూ, పరస్పర అవగాహనకు రావాలని తెలంగాణ ప్రభుత్వం యత్నిస్తోంది. ఈ ప్రక్రియలో కేంద్ర స్థాయిలో సహకారం అవసరమని భావిస్తూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ద్వారా సమన్వయం సాధించాలని సీఎం సూచించారు. సమీక్ష అనంతరం వెంటనే కేంద్రంతో సంప్రదింపులు ప్రారంభించాలని నిర్ణయించగా, సంబంధిత మంత్రికి బాధ్యతలు అప్పగించారు. అలాగే మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని, వర్షాకాలం ప్రారంభానికి ముందే జియోటెక్నికల్ పరీక్షలు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి నీటి తరలింపులో లిఫ్ట్ విధానమా లేదా సొరంగ మార్గమా అనేది తరువాతి దశలో నిర్ణయించాలన్న అభిప్రాయం వ్యక్తమైంది. మొత్తంగా ఈ నిర్ణయం తెలంగాణలో నీటి వనరుల వినియోగంలో కీలక మలుపుగా మారే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. రైతాంగానికి నీటి భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.



## ఇక నుంచి నేను మంచివాడిగా ఉండబోను

**:: రైఫిల్ పట్టుకుని ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక!**

**చర్చల విషయంలో ఇరాన్ సరిగ్గా వ్యవహరించడం లేదని విమర్శ**

**అణు ఒప్పందం ఎలా చేసుకోవాలో వారికి తెలియడం లేదని వ్యాఖ్య**

**ఈ విషయంలో వారు తెలివిగా వ్యవహరిస్తే బాగుంటుందన్న ట్రంప్**

ఇక నుంచి తాను మంచివాడిగా ఉండనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొంటూ, తాను రైఫిల్ పట్టుకున్నట్లు ఉన్న ఫొటోను ట్రూత్ సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో ఆ దేశానికి ఆయన మరోసారి హెచ్చరిక జారీ చేశారు. చర్చల విషయంలో ఇరాన్ సరిగ్గా వ్యవహరించలేకపోతోందని విమర్శించారు. అణు ఒప్పందం ఎలా చేసుకోవాలో వారికి తెలియడం లేదని అన్నారు. ఈ విషయంలో వారు తెలివిగా వ్యవహరిస్తే బాగుంటుందని అన్నారు. ఇక మీదట తాను అంత మంచివాడిగా ఉండనని పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడం, అమెరికా-ఇరాన్ మధ్య దౌత్యపరమైన ప్రతిష్టంబన నెలకొన్న నేపథ్యంలో ట్రంప్ నుంచి ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.

# బెంగాల్‌లో హోరాహోరి!

రాష్ట్ర రాజకీయాలను తన ఆధీనంలో ఉంచుకున్న దీదీకి ఈసారి కఠిన పోటీ తప్పదని సర్వేలు సూచిస్తున్నాయి. మరోవైపు కమల దళం విస్తృత ప్రచారం, కేంద్ర నాయకుల సుదీర్ఘ పర్యటనలతో బలమైన ప్రత్యామ్నాయంగా నిలిచిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తమిళనాడులో అయితే అధికార ద్రావిడ మున్నేట్ర కళగం కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని మెజార్టీ అంచనాలు వెల్లడించాయి. ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ నాయకత్వం ప్రజల్లో విశ్వాసాన్ని నిలబెట్టుకుందని సర్వేలు చెబుతున్నాయి. అదే సమయంలో నటుడు విజయ్ నేతృత్వంలోని పార్టీ మూడో శక్తిగా ఎదుగుతుందనే విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది నాంది కావచ్చని భావిస్తున్నారు. కేరళలో పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. ఎన్నాళ్లుగానో అధికారంలో ఉన్న వామపక్ష కూటమి ఈసారి ఎదురుదెబ్బ తినే అవకాశాలున్నాయని సర్వేలు సూచించాయి. కాంగ్రెస్ ఆధ్వర్యంలోని కూటమి అధికారంలోకి వచ్చే అవకాశాలు బలంగా ఉన్నాయని పేర్కొన్నాయి. ప్రజల్లో మార్పు కోరిక పెరిగిందనే సంకేతాలు ఈ అంచనాల్లో ప్రతిబింబిస్తున్నాయి. అస్సాంలో మాత్రం మరోసారి ఎన్డీయే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేశాయి. అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అంశాలు అక్కడి ఓటర్లను ప్రభావితం చేశాయని విశ్లేషకులు భావిస్తున్నారు. పుదుచ్చేరిలో కూడా ఎన్డీయే కూటమికే మెజార్టీ అవకాశాలున్నట్లు అంచనాలు వెల్లడించాయి. పశ్చిమ బెంగాల్‌లోని కీలక స్థానాల విషయంలో కొన్ని సర్వేలు బీజేపీకి స్వల్ప ఆధిక్యం చూపగా, మరికొన్ని తృణమూల్‌కే స్పష్టమైన మెజార్టీ వస్తుందని పేర్కొనడం గమనార్హం. ఈ విభిన్న అంచనాల నేపథ్యంలో అసలు ఫలితాలపై ఆసక్తి మరింత పెరిగింది. గతంలో ఎగ్జిట్ పోల్స్ తప్పుదోవ పట్టించిన సందర్భాలు ఉన్నందున ఈసారి కూడా తుది ఫలితాలే అసలు చిత్రం వెల్లడిస్తాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు అన్ని పార్టీల్లోనూ ఉత్కంఠ వాతావరణం నెలకొంది.





## మోదీ హైదరాబాద్ సభకు ‘జనాగ్రహ సభ’గా నామకరణం

**మే 10న తెలంగాణలో పర్యటించనున్న మోదీ**

**సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగసభ**

**3 లక్షల మందిని సభకు తరలించే లక్ష్యంలో బీజేపీ శ్రేణులు**

మే 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటంచనున్నారు. కేంద్రంలో మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని తొలిసారిగా తెలంగాణకు వస్తుండటంతో, దీనిని ఒక చారిత్రాత్మక విజయ సంకేతంగా మలిచేందుకు రాష్ట్ర బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ‘జనాగ్రహ సభ’గా రాష్ట్ర బీజేపీ నేతలు నామకరణం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, విపక్ష బీఆర్ఎస్ వైఫల్యాలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను (ఆగ్రహాన్ని) ఓట్లుగా మలుచుకోవాలన్నది బీజేపీ ఉద్దేశ్యం. ఈ సభను రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా నిర్వహించేందుకు బీజేపీ నేతలు సన్నద్ధమవుతున్నారు. సుమారు 3 లక్షల మందిని సభకు తరలించడం ద్వారా అటు కాంగ్రెస్‌కు, ఇటు బీఆర్ఎస్‌కు తమ బలాన్ని చాటాలని భావిస్తున్నారు. మరోవైపు, కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్, రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ, నేషనల్ హైవేల విస్తరణ వంటి భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం ద్వారా ‘డబుల్ ఇంజిన్ సర్కార్’ ఆవశ్యకతను ప్రధాని నొక్కి చెప్పనున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో పట్టు సాధించేందుకు మోదీ పర్యటనను ఒక గొప్ప అవకాశంగా వాడుకోవాలని కమలనాథులు భావిస్తున్నారు. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లు అంశాన్ని ప్రస్తావించడం ద్వారా మహిళా ఓటర్లను ఆకర్షించే అవకాశం ఉంది.

## ఉద్యమకారుడైన తండ్రిని విమర్శించి కవిత మర్యాద పోగొట్టుకున్నారు: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**తండ్రికి విలువ ఇవ్వని ఆమె తెలంగాణ అమ్మ ఎలా అవుతుందని ప్రశ్న**

**డబ్బులుంటే పార్టీ పెట్టడం పాన్ షాప్ పెట్టినంత సులభమైపోయిందని ఎద్దేవా**

**అన్నమీద కోపంతో తండ్రిని విమర్శించడం సరికాదని వ్యాఖ్య**

తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కవిత తన తండ్రి కేసీఆర్‌ను విమర్శించి మర్యాద పోగొట్టుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ఉద్యమకారుడని, అలాంటి వ్యక్తిని తన మొదటి సమావేశంలోనే విమర్శించడం బాధేసిందని అన్నారు. కవిత తన పార్టీ ప్రకటన సమయంలో పలుమార్లు తనను తాను అమ్మగా చెప్పుకున్నారని, కానీ తండ్రికి విలువ ఇవ్వని ఆమె తెలంగాణకు అమ్మ ఎలా అవుతారని ప్రశ్నించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, డబ్బులు ఉంటే పార్టీ పెట్టడం పాన్ షాప్ పెట్టినంత సులభమైపోయిందని వ్యాఖ్యానించారు. కవితతో “ఊరు కాలదు, పీరు లేవదు” అని తెలంగాణలోని నానుడిని పేర్కొన్నారు. అన్నమీద ఉన్న కోపాన్ని కవిత తన తండ్రి మీద చూపించడం సరికాదని అన్నారు. ఉద్యమకారుడి బిడ్డగా కవితకు గుర్తింపు ఉందని, కానీ ఆమె పోటీ చేస్తే డిపాజిట్ కూడా రాదని అన్నారు. టీఆర్ఎస్ పేరు మీదే పార్టీ పెట్టడం హాస్యాస్పదమని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితకు క్లీన్ చిట్ రాలేదని ఆయన తెలిపారు. తనకు మంత్రి పదవి అంశంపై కూడా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని అన్నారు. తనను మంత్రివర్గంలోకి తీసుకుంటే ఆ పదవికి తప్పకుండా న్యాయం చేస్తానని అన్నారు.

## బీఆర్ఎస్ ఎన్నారై కమిటీలన్నీ రద్దు

**పార్టీని క్షేత్రస్థాయి నుంచి ప్రక్షాళన చేసే దిశగా కేసీఆర్**

**ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నారై కమిటీలన్నీ రద్దు**

**సభ్యత్వాల నమోదు తర్వాత కొత్త కమిటీల నియామకం**

బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి ప్రక్షాళన చేయాలన్న అధినేత కేసీఆర్ వ్యూహంలో భాగంగా ఇప్పుడు ఎన్నారై విభాగంలో కూడా పెను మార్పులు చోటుచేసుకున్నాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని బీఆర్ఎస్ ఎన్నారై కమిటీలను రద్దు చేస్తున్నట్లు పార్టీ గ్లోబల్ కో-ఆర్డినేటర్ మహేశ్ బిగాల ప్రకటించారు. పార్టీని మరింత పకడ్బందీగా, పద్ధతిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే ఈ రద్దు నిర్ణయం తీసుకున్నారు. పాత కమిటీల స్థానంలో కొత్త రక్తంతో, మరింత ఉత్సాహంగా పనిచేసేలా విభాగాలను పునర్నిర్మిస్తున్నారు. త్వరలోనే విదేశాల్లో ఉన్న పార్టీ మద్దతుదారుల కోసం ‘సమగ్ర సభ్యత్వ నమోదు’ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాతే, కొత్త నిబంధనల ప్రకారం కొత్త కమిటీలను నియమిస్తారు. ఈ పరివర్తన సమయంలో ఎన్నారై సభ్యులు, మద్దతుదారులు సంయమనంతో ఉండి పార్టీ నాయకత్వానికి సహకరించాలని మహేశ్

## శభాష్... లోకేశ్ వర్కింగ్ స్టయిల్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు

ఏపీ వైపు చూస్తున్నాయంటే దానికి లోకేశ్ కృషే కారణం. ఆయన సమర్థతను గుర్తించే వర్కింగ్ ప్రెసిడెంట్ అనే అత్యున్నత బాధ్యతను అప్పగించాం. ఇది పదవి కాదు, బాధ్యత” అని చంద్రబాబు స్పష్టం చేశారు. కొత్త కార్యవర్గ కూర్పుపై మాట్లాడుతూ, ఎన్నో సమీకరణాలను పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు. “సీనియార్టీ, సిన్సియార్టీ, సోషల్ రీ-ఇంజనీరింగ్ ఆధారంగా ఈ కమిటీలను ఏర్పాటు చేశాం. సీనియర్ల అనుభవాన్ని గౌరవిస్తూనే, యువతకు, కొత్తవారికి అవకాశాలు కల్పించాం. కష్టపడి పనిచేసిన వారికే పట్టం కట్టాం. పార్టీ చరిత్రలో తొలిసారిగా ఒక మండల పార్టీ అధ్యక్షురాలికి, క్లస్టర్ ఇన్‌చార్జికి పొలిట్ బ్యూరోలో స్థానం కల్పించి ‘కార్యకర్తే అధినేత’ అనే నినాదాన్ని నిజం చేశాం. మహిళలకు పెద్దపీట వేశాం” అని వివరించారు. మరో మూడేళ్లలో ఎన్నికలు వస్తాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని చంద్రబాబు నేతలకు, కార్యకర్తలకు సూచించారు. “2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ప్రతి బూత్‌లో కూటమికి ఎక్కువ ఓట్లు రావాలి. అదే మనం సరిగ్గా పనిచేసిన దానికి నిదర్శనం. మనం చేసిన అభివృద్ధి, తెచ్చిన మార్పు, పడిన కష్టాన్ని ప్రజలకు వివరించాలి. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ వెంటిలేటర్‌పై ఉంటే, కేంద్రం సహకారంతో దాన్ని గాడిన పెడుతున్నాం. సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూ, సంక్షేమాన్ని అందిస్తున్నాం. పోలవరం, అమరావతి పనులు మళ్లీ పరుగులు పెడుతున్నాయి. రాష్ట్రానికి పోయిన బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తీసుకొస్తున్నాం” అని తెలిపారు.

## కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ సమర శంఖం

సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అనంతరం మే 9న హైదరాబాద్‌లో యువతకు ఇచ్చిన హామీల అమలుపై మరో సభ నిర్వహించనున్నారు. ఈ సమావేశాల ద్వారా ప్రభుత్వ వైఖరిని ప్రజల ముందుకు తీసుకురావాలని పార్టీ భావిస్తోంది. ఇదే తరహాలో ఏడాది పొడవునా కాంగ్రెస్ ప్రకటించిన ప్రతి డిక్లరేషన్‌కు అనుగుణంగా అదే తేదీల్లో, అదే ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించే దిశగా కసరత్తు కొనసాగుతోంది. గతంలో వరంగల్, హైదరాబాద్, చేవెళ్ల, కామారెడ్డి వంటి ప్రాంతాల్లో జరిగిన డిక్లరేషన్ సభలను గుర్తుచేస్తూ, ఆ హామీల అమలుపై ప్రజల్లో చర్చ రేకెత్తించాలనే లక్ష్యంతో ఈ వ్యూహాన్ని అమలు చేయనున్నారు. ప్రస్తుతం చిన్న స్థాయి సమావేశాలు, చర్చా కార్యక్రమాలతో ప్రారంభించి, భవిష్యత్తులో భారీ బహిరంగ సభలకు దారితీసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ కార్యక్రమాల్లో పాల్గొని నాయకులకు దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం. డిక్లరేషన్ల ప్రకారం ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో వివరించే ప్రచార సామగ్రిని కూడా సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుంటూ కొనుగోలు కేంద్రాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ణయించారు. వరంగల్ సమావేశానికి ముందు కొన్ని రోజులపాటు జిల్లాలోని వివిధ కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బందులను వెలికి తీయాలని పార్టీ నాయకత్వం సూచించింది. ఇదిలా ఉండగా రానున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ ఇప్పటి నుంచే సన్నద్ధమవుతోంది. గ్రేటర్ హైదరాబాద్, వరంగల్, ఖమ్మం వంటి ప్రధాన పట్టణాలతో పాటు పలు మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో స్థానిక స్థాయిలో బలం పెంచే ప్రయత్నాలు వేగవంతం చేసింది. సభ్యత్వ నమోదు ప్రక్రియను కూడా సమాంతరంగా కొనసాగిస్తూ నాణ్యమైన సభ్యత్వంపై దృష్టి సారిస్తోంది. నియోజకవర్గాల వారీగా బాధ్యతలు కేటాయించి పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసే దిశగా చర్యలు తీసుకుంటోంది. అలాగే ఓటరు జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలని నాయకత్వం సూచిస్తూ బూత్ స్థాయి కార్యకర్తలకు బాధ్యతలు అప్పగిస్తోంది. మొత్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ఈ పోరుబాటను ప్రారంభించినట్లు స్పష్టమవుతోంది.

## అన్న ప్రేమ వ్యవహారం.. మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

వికారాబాద్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. సొంత అన్న ప్రేమ వ్యవహారంలో తలెత్తిన వివాదం కారణంగా ఓ మహిళా కానిస్టేబుల్ ప్రాణాలు తీసుకున్నారు. తన అన్న ప్రియురాలు ఇచ్చిన పోలీసు ఫిర్యాదులో తన పేరు కూడా చేర్చడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన ధారూరులో బుధవారం ఉదయం వెలుగుచూసింది. ధారూరుకు చెందిన దేగావత్ తులసీబాయి (23) వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ఆమె అన్న రాజు స్థానికంగా ఓ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తూ తోటి ఉద్యోగిని మౌనికతో ప్రేమలో పడ్డాడు. ఏడాది కాలంగా మౌనికను తన చెల్లెలు తులసీబాయి అద్దె గదిలోనే ఉంచాడు. అయితే, ఇటీవల రాజు, మౌనిక మధ్య గొడవలు జరగడంతో ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఆ తర్వాత, పాత ఫోటోలు చూపి రాజు తనను బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని ఆరోపిస్తూ మౌనిక ఈ నెల 27న కుటుంబ సభ్యులతో కలిసి వికారాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను వేధిస్తున్న రాజుకు అతడి చెల్లెలు, కానిస్టేబుల్ అయిన తులసీబాయి కూడా సహకరిస్తోందని ఫిర్యాదులో పేర్కొంది. అన్న ప్రేమ వ్యవహారంలో అనవసరంగా తనపై కేసు నమోదు కావడంతో తులసీబాయి తీవ్ర ఆవేదనకు గురైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అద్దె గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కవితకు ‘టీఆర్ఎస్’ షాక్.. పార్టీ పేరును రిజిస్టర్ చేయవద్దని ఈసీకి లేఖ!

తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కవితకు తెలంగాణ రాజ్య సమితి (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షుడు తుపాకుల బాలరంగం షాకిచ్చారు. కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మారడంతో బాలరంగం తన పార్టీని 2023లో రిజిస్టర్ చేయించారు. ఈ నేపథ్యంలో కవిత ‘టీఆర్ఎస్’ పార్టీని రిజిస్టర్ చేయవద్దని, అలా చేస్తే తన పార్టీకి నష్టం జరుగుతుందని ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. తన టీఆర్ఎస్ పార్టీని ఎన్నికల సంఘం 2023లో రిజిస్టర్ చేసినట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్యాస్ సిలిండర్ గుర్తుతో పది నియోజకవర్గాల్లో పోటీ చేసినట్లు వెల్లడించారు. సిద్దిపేట జిల్లాకు చెందిన తుపాకుల బాలరంగం ‘టీఆర్ఎస్’ సంక్షిప్త నామంతో పార్టీని స్థాపించారు. బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా పార్టీని స్థాపించారు. కవిత నాలుగు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. పాతికేళ్ల క్రితం కేసీఆర్ స్థాపించిన టీఆర్ఎస్ సంక్షిప్త నామం వచ్చేలా ఆమె పార్టీని ప్రకటించారు.

## తెలంగాణలో రిటైర్డ్ ఉద్యోగులకు రూ.1,000 కోట్ల బకాయిలు విడుదల

తెలంగాణ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు శుభవార్తను అందించింది. వారి బకాయిల కోసం వెయ్యి కోట్ల రూపాయలను విడుదల చేసింది. గత సంవత్సరం అక్టోబర్ వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలను క్లియర్ చేసింది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులో జాప్యంపై ఇటీవల హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రూ.1000 కోట్ల నిధులను విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రిటైర్డ్ ఉద్యోగుల, జీపీఎఫ్ బకాయిలను ప్రభుత్వం పూర్తిగా క్లియర్ చేసింది. 2025 అక్టోబర్ వరకు ఉన్న అన్ని బకాయిలను ఒకేసారి విడుదల చేసింది. ఈ బకాయిల విడుదలతో పాటు భవిష్యత్తులో చెల్లింపుల ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రతి నెలా చేసే చెల్లింపుల పరిమితిని మరో రూ.1,000 కోట్లకు పెంచుతూ ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. దీనితో ఉద్యోగులకు సంబంధించిన క్లెయిమ్స్, బిల్లులు ఇకపై పెండింగ్‌లో ఉండకుండా ఎప్పటికప్పుడు పరిష్కారమయ్యే వీలుంటుంది.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..



# మూసీ నదికి జీవించే హక్కును చట్టబద్ధంగా గుర్తించాలి

## మూసీ నది కూడికపై వివరణాత్మక నివేదిక ఇవ్వాలి

## మూసీ నది పునరుజ్జీవన ప్రజా కమిటీ



సికింద్రాబాద్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): మూసీ నదికి జీవించే హక్కును చట్టబద్ధంగా గుర్తించాలనీ, మూసీ నది ఒడ్డున నివసించే ప్రజల జీవన హక్కులను కాపాడాలని, వారికి గౌరవప్రదంగా పునరావాసం కల్పించాలనీ మూసీ నది పునరుజ్జీవన ప్రజా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్దగల ధర్నాచౌక్లో మూసీ నది పునరుజ్జీవన ప్రజా కమిటీ ఆధ్వర్యంలో స్వేచ్ఛగా ప్రవహించే మూసినది, స్వచ్ఛమైన మూసినది కోసం సత్యాగ్రహం చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ మూసీ నది పునరుజ్జీవన ప్రజాసంఘం నాయకులు సాగర్ ధారా, అడ్వకేట్ డాక్టర్ లుబ్నా సర్వత్, సయ్యద్ రఫీ, ప్రొఫెసర్ వెంకట దాస్ లు మాట్లాడారు. ఫార్మా, భారీ లోహాలు, పురుగుమందులు వంటి కాలుష్య కారకాలను కలిగి ఉన్న మూసీ నదిలోని పూడిక మరియు నీటిని మూసీ నదిలో పలుచోట్ల విశ్లేషించాలన్నారు. ఇది దిగువన ఉన్న వ్యవసాయం, భూగర్భ జలాలు, నగర ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంధని, అందువల్ల మూసీ నది పూడిక పై వివరణాత్మక నివేదికను ఇవ్వాలన్నారు. పారిశ్రామిక, ఫార్మా వ్యర్థాలను కేంద్రీకృత, అశాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడానికి భారీ, పొడవైన పైపుల కు బదులుగా, వికేంద్రీకృత, మూలం వద్దనే నిర్వహించే విధానాన్ని ఆచరణాత్మకంగా అమలు చేయాలన్నారు. ఇది ఖర్చులను తగ్గిస్తుందని, బాధ్యతను పెంచుతుందనీ సూచించారు. మూసీ నది పునరుజ్జీవనం పై ప్రజ పర్యవేక్షణ పాటించాలని, వార్డు, కమిటీ, గ్రామ పంచాయతీల నుండి సమాచార సమ్మతిని పొందడానికి వార్డు కమిటీలను ఏర్పాటు చేయడం తప్పనిసరన్నారు. నది అధ్యయనం కోసం చెంగోచాన్ యాత్ర నివేదికలను, అందుకు అయిన ఖర్చులతో సహా, ప్రజలకు అందుబాటులో ఉంచాలనీ డిమాండ్ చేశారు.

జన్వాడ భుల్కాపూర్ నుండి హుస్సేన్ సాగర్ వరకు ప్రవహించే భుల్కాపూర్ నాలాతో పాటు మూసీ నది జలవిజ్ఞానాన్ని పరిగణనలోకి తీసుకోలేదనీ, చందనవేలి నుండి ఇబ్రహీంపట్నం ట్యాంక్ వరకు ప్రవహించే ఫిరంగి నాలాను మూసీ నది జలవిజ్ఞానంలో చేర్చలేదన్నారు. అందువల్ల, జలవిజ్ఞాన నివేదికను తప్పనిసరిగా ఇవ్వాలనీ కోరారు. మూసీ నది పునరుజ్జీవనం ప్రజల కోసం అయినప్పుడు, ప్రజా భవన్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి ఉండాల్సిందనీ, తాజ్ కృష్ణ ప్రజెంటేషన్ పై ప్రజల డబ్బు ఎందుకు వృథా చేశారనీ ప్రశ్నించారు. మూసీ నదిపై అప్రజాస్వామిక, అశాస్త్రీయ ఉల్లంఘన జరగడానికి తెలంగాణ ప్రజలు అనుమతించకూడదనీ సూచించారు. మూసీ నదిలోని కొన్ని ప్రదేశాలలో ప్రవాహ సామర్థ్యాన్ని పెంచవలసి రావచ్చు, ఇందుకోసం మూసీ నది లోతు, వెడల్పులపై సరైన అధ్యయనం చేయాలన్నారు. నీటిపారుదల శాఖ ఈ పనిని ఐఐటి హైదరాబాద్కు అప్పగించిందని (మీడియా నివేదికల ప్రకారం) ఈ విషయాన్ని ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజల ప్రాణాలకు ప్రాధాన్యతనిస్తూ, నది పరిసర ప్రాంతాల్లోని ప్రజల కోసం అత్యవసర ఆశ్రయాల వంటి భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలన్నారు.

మూసీ పునరుజ్జీవన ఉపసంఘం సభ్యులైన మంత్రి పొన్నం ప్రభాకర్, ఉప సంఘానికి మా పిసిఎంఆర్ఆర్ వినతిపత్రాల పై చర్చిస్తామని హామీ ఇచ్చారనీ, ఇప్పటి వరకు ఎటువంటి స్పందన లేదనీ చెప్పారు. ప్రధాన అధ్యయన నివేదికలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరిన, ఇప్పటి వరకు వాటిని అందుబాటులో ఉంచలేదన్నారు. అందువల్ల, టిపిసిసి అధ్యక్షులతో చర్చించి తదుపరి చర్యలు చేపడతామన్నారు.



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర సెక్రటరీగా రఘుపతికు నియామకం

### పత్రం అందజేసి సత్కరించిన ఎంపీ ఆర్.కృష్ణయ్య, డాక్టర్ ర్యాగ ఆరుణ్ కుమార్ తదితరులు

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర సెక్రటరీగా రఘుపతి, ఏ.వీరయ్యల నియామకం

హైదరాబాద్ : ఏప్రిల్ 29 : జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర సెక్రటరీగా రఘుపతి, ఏ.వీరయ్యలు నియమితులయ్యారు. అదే విధంగా బీసీ సంక్షేమ సంఘ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా ఏ.శ్రీను, ప్రధాన కార్యదర్శిగా కె.ఆకాష్ మల్కాజిగిరి ప్రధాన కార్యదర్శిగా కె.రవిలు నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య వారిని ప్రకటించి బుధవారం విద్యానగర్లోని బీసీ భవన్లో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర జాతీయ స్థాయిలో బీసీ సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దఎత్తున పోరాటాలు చేసి వాటి పరిష్కారంలో తమవంతు పాత్రగా కృషి చేస్తామన్నారు. బీసీ సమస్యల పరిష్కారం కోసం తాము చేస్తున్న సేవలకు గానూ పదవి కల్పించిన ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ వర్గాల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో తాము కూడా భాగస్వాములవుతామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ ర్యాగ ఆరుణ్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బాణాల అజయకుమార్,బాణాల రిశ్రిత్ తదితరులు పాల్గొన్నారు.

## జనం పక్షాన జన సమితి ఎమ్మెల్సీ కోదండరాం

### ముషీరాబాద్లో ఘనంగా జన సమితి ఆవిర్భావ వేడుకలు



సికింద్రాబాద్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ జన సమితి ఎనిమిదేళ్లుగా జనం పక్షాన నిలబడి నిలదొక్కుకున్నదని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరాం పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గం లోని రాంనగర్ మీసేవ ప్రాంతం లో నగర కమిటీ ఉపాధ్యక్షుడు పునిరెడ్డి జైపాల్ రెడ్డి, అడిక్మెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోదండరాం పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ డబ్బు కేంద్రంగా ఉన్న ప్రస్తుత రాజకీయాలలో ప్రజల పక్షాన, ప్రజా సమస్యలపై అనునిత్యం గొంతు ఎత్తుతూ నిలబడిన పార్టీ జన సమితి పార్టీ అని అన్నారు. 8 ఏళ్ల కాలంలో ఆదివాసీల పక్షాన రైతుల పక్షాన నిరుద్యోగులకు అండగా కార్మికులకు చేదోడు వాదొడుగా పనిచేస్తూ, ప్రజా సమస్యలే వేదికగా ఉద్యమిస్తున్న పార్టీ తెలంగాణ జన సమితి అని అభిప్రాయపడ్డారు. ఈ ఆవిర్భావ వేడుకలకు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య, ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, ముషీరాబాద్ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సలీం పాషా, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు జస్వంత్ కుమార్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు జి రవీందర్ యాదవ్, ముషీరాబాద్ నియోజకవర్గం జన సమితి నాయకులు మహేష్, శంకర్ సత్యనారాయణ,రమాకాంత్, మహేందర్, నగర పార్టీ నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, రవికాంత్,సురేష్, సదానంద్, శివ , కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేదు

## తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ప్రభుత్వాన్ని, పోలీసు యంత్రాంగాన్ని కోరిన కిషన్ రెడ్డి

## ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమీక్ష సమావేశం



సికింద్రాబాద్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణలో గానీ, దేశంలో గానీ పెట్రోల్, డీజిల్ మరియు గ్యాస్ కొరత లేదనీ, ప్రజలు భయాందోళనలకు గురికావల్సిన అవసరం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ మేరకు బుధవారం పెట్రోల్, డీజిల్ మరియు గ్యాస్ సరఫరా, లభ్యతల పై ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులతో దిల్ కుషా గెస్ట్ హౌస్ లో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ?తెలంగాణలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. డిమాండ్కు అనుగుణంగా సరఫరాను భారీగా పెంచినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో సాధారణంగా రోజుకు 6,400 కిలోలీటర్ల సరఫరా ఉండగా, ప్రస్తుతం దానిని 10,300 కిలోలీటర్లకు పెంచారనీ, నగరంలో సరఫరాను 3,200 నుండి 6,400 కిలోలీటర్లకు (రెట్టింపు) పెంచారన్నారు. సాధారణంగా 8,000 కిలోలీటర్లు ఉండగా, ప్రస్తుతం 15,500 నుండి 19,300 కిలోలీటర్ల వరకు సరఫరా చేస్తున్నారనీ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 4,325 పెట్రోల్ బంకుల్లో, కేవలం 106 అవుట్లెట్లలో మాత్రమే సాంకేతిక కారణాల వల్ల (ట్రాన్స్పోర్ట్, ఇండెంట్ ఆలస్యం) స్టాక్ తాత్కాలికంగా అందుబాటులో లేదనీ, సాయంత్రానికి ఈ సమస్య పరిష్కారమవుతుందని చెప్పారు. పెద్ద మొత్తంలో ఇంధనం వాడే 'బల్క్ యూజర్లు' రిటైల్ బంకుల వద్దకు రావడం వల్ల సామాన్య వినియోగదారులకు ఇబ్బంది కలుగుతోందనీ, బల్క్ యూజర్లు తమకు కేటాయించిన ప్రత్యేక సరఫరా వ్యవస్థ ద్వారానే ఇంధనాన్ని పొందాలని కోరారు. ఎల్పీజీ విషయంలో నూ ఎలాంటి కొరత లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు తగినంత సరఫరా చేస్తున్నాయనీ, చిన్న వ్యాపారులు తమ అవసరాల కోసం 5 కిలోల సిలిండర్లను వాడుకోవచ్చని సూచించారు.

ధరలు పెరుగుతాయని, సరఫరా ఆగిపోతుందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం వల్ల ప్రజలు అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారని, దీనివల్ల కృత్రిమ కొరత ఏర్పడుతోందని పేర్కొన్నారు. ?ధరల పెంపుపై ఎలాంటి నిర్ణయం లేదని మంత్రి స్పష్టతనిచ్చారు. ?పెట్రోల్, డీజిల్ ను ఇళ్లలో నిల్వ చేసుకోవద్దనీ, ఇది ముఖ్యంగా వేసవిలో చాలా ప్రమాదకరమనీ సూచించారు. తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసు యంత్రాంగాన్ని కోరారు.



## తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో లాలాపేట్లోని శ్రీ విద్యామందిర్ పాఠశాల లో 100 శాతం ఉత్తీర్ణత

హైద్రాబాద్ (వాయిస్ టుడే):తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో లాలాపేట్ లోని శ్రీ విద్యామందిర్ పాఠశాల లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పై పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. పాఠశాలలో టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకొని విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లీనా మాధురి మాట్లాడుతూ తమ పాఠశాల కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ఫలితాలు సాధించిందన్నారు. తెలుగు సబ్జెక్ట్ లో తమ విద్యార్థి వంద కు వంద మార్కులు సాధించాడని తెలిపారు. వంద శాతం ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర, విద్యార్థుల పాత్ర తోపాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉందన్నారు. స్కూల్ మొదటి టాపర్ జి.ఆశ్రిత్ 562 మార్కులు, రెండవ టాపర్ సిహెచ్ మేఘన 527 మార్కులు, మూడవ పేపర్లు సమీర్ బెగ్, వి.శ్వేత టాప్ మార్కులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షరోన్ ప్రియదర్శిని, అధ్యాపకులు నుజహత్ సుల్తానా, కుమారి తో పాటు అధ్యాపకులు పేరెంట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం మే నెల 17 సర్వ సభ్య సమావేశం విజయవంతం చేయాలి

సికింద్రాబాద్ (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (TRKS) జయంత్ రావు సూచనలతో ఆర్ట్స్ కళాశాల, ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో విద్యార్థి విభాగం అధ్యక్షులు డా. కంభంపాటి సత్యనారాయణ పర్యవేక్షణలో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఏడుకొండల వెంకటేశము మాట్లాడుతూ.. మే నెల 17 సర్వ సభ్య సమావేశానికి బాధ్యులు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో కుమ్మరుల బాధ్యత అనిర్వచనీయమైనది,ప్రభుత్వం కుమ్మర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం మాట్లాడుతూ కార్యవర్గ సభ్యుల సమావేశానికి అందరు సహకరించి విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు శ్రీ రామన్కోల్ వీరేశం, కార్యదర్శి నాగపురి నాగేష్,సహాయ కార్యదర్శి ,కొత్తపల్లి జయసింహ ,రాచకొండ కృష్ణయ్య,రాజకీయ, గుండాల గోవర్ధన్ వృత్తిదారుల, ఏరుకొండ శ్రీనివాస్ యువత,ప్రచార కార్యదర్శులుఎగిరిశెట్టి వీరన్న నిమ్మలూరి శ్రీనివాస్ మే నెల 17 మీటింగ్ ద్వారా ప్రభుత్వానికి మన సమస్యల పరిష్కారం కోసం కార్యవర్గ సమావేశం భవిష్యత్తు ప్రణాళిక ఉంటుందని తెలుపుతూ ఈ సర్వ సభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




## సీఎం ఫోటో లేదని కాప్రా తహసీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా

నాగారం ఏప్రిల్ 29 :-(వాయిస్ టుడే): కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో లేకుండా పంపిణీ చేయడాన్ని నిరసిస్తూ బుధవారం కాప్రా తహసీల్దారు కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలిపి దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇది ప్రభుత్వ కార్యాలయమా లేక బిఆర్ఎస్ అడ్డానా అని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోను, రెవెన్యూ మంత్రి ఫోటో లేకుండా, ప్రొటోకాల్ కూడా పాటించకుండా కళ్యాణ్ లక్ష్మి చెక్కులు జారీ చేయడం వెనుక ఆంతర్యం ఏమిటని వారు మండిపడ్డారు. ప్రొటోకాల్ ఉల్లంఘించిన కాప్రా తహసీల్దారుపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తహసీల్దారుని విధుల నుంచి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో కాప్రా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## ద్రోణ క్రికెట్ అకాడమీ ప్రారంభం

నాగారం, ఏప్రిల్ 29:-(వాయిస్ టుడే): నాగారం డివిజన్ ఈస్ట్ గాంధీనగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ద్రోణ క్రికెట్ అకాడమీని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగారం ఆల్ కాలనీ ప్రెసిడెంట్ వేణుగోపాలరావు, ఈస్ట్ గాంధీనగర్ కాలనీ ప్రెసిడెంట్ సత్యం సాగర్, కాలనీవాసులు, అకాడమీ ప్రతినిధులు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# తెలంగాణకు తీరని లోటు

## భానుమూర్తి మృతిపై ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సంతాపం



ప్రముఖ రచయిత, సీనియర్ జర్నలిస్ట్ తెలిదేవర భానుమూర్తి మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన భానుమూర్తి నల్లగొండ జైలుకు వెళ్లిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అప్పటి నుంచే తెలంగాణ మాండలికంలో కవిత్వం, కథలు రాస్తూ ప్రజల్లో చైతన్యం పెంపొందించారని పేర్కొన్నారు.

పాత్రికేయుడిగా పలు పత్రికల్లో పని చేసిన భానుమూర్తి, తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలపై అనేక వ్యాసాలు రాశారని అన్నారు. ఆయన మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటని ఎంపీ రవిచంద్ర తెలిపారు. భానుమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.



# ఓయూ టెక్నాలజీ కళాశాలలో జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ ప్రారంభం

సికింద్రాబాద్,ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓయూ టెక్నాలజీ కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ టెక్నోస్మానియా--2026 బుధ వారం ప్రారంభమైంది. కార్యక్రమాన్ని ఉద్దేశించి కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీను నాయక్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాల వివరాలను వెల్లడిం చారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. రమేష్ కుమార్ టెక్నోస్మానియా ప్రాధాన్యతతో పాటు కళాశాల అభివృద్ధి ప్రస్థానాన్ని వివరించారు.

కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'కేటలిసిస్' సెమినార్‌లో ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ . కృషాలయి మిత్రా "ఇంజనీరింగ్ ఇంటెలిజెన్స్: కెమికల్ ప్రాసెస్ ఇండస్ట్రీస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం" అంశంపై కీలకోపన్యాసం చేశారు. ఫుడ్ టెక్నాలజీ విభాగం నిర్వహించిన 'ఫుడ్ సినర్జిజమ్'లో మాజీ ఐసీఎంఆర్--ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ దినేష్ కుమార్ ఆహార భద్రతపై పాటించాల్సిన నిబంధ నలను వివరించారు.వివిధ విభాగాల విద్యార్థులు టెక్నికల్ ఓరల్, పోస్టర్ ప్రజెంటేషన్లలో పాల్గొన్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, గాన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి. రమేష్ కుమార్, కన్వీనర్ ఎస్. శ్రీను నాయక్, ఫుడ్ టెక్నాలజీ హెడ్ బి. రాజం, ఫ్యాక ల్టీ కోఆర్డినేటర్లు డా. బి.పరమేశ్వ ర్లు,డా.ఎస్. ఐలయ్య, విద్యార్థి ప్రతినిధులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొ న్నారు.



# సేవ చేయడంలోనే అనందం అన్ని దానాల్లో నీటి దానం గొప్పది

## తెలంగాణ చాంబర్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ గీసులాల్ జైన్

హైదరాబాద్, ఏప్రిల్ 29: అందరూ సేవాభావం అలవర్చుకుంటే సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలంగాణ చాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ గీసులాల్ జైన్ తెలిపారు. నల్లకుంట శంకర మఠం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలో బుధవారం పాదచారులకు కొర్ర ఉప్మా, మంచినీరు, రస్నా, మజ్జిగ, అంబలిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నీటిదానం ఎంతో గొప్పదని, నిత్యం రద్దీగా ఉండే నల్లకుంట శంకరమఠం వద్ద వేసవికాలంలో మంచినీరు అందిస్తున్న నిర్వహకులను ఆయన అభినందించారు. చలివేంద్ర ప్రారంభించిన మార్చి 27వ తేదీ నుంచి గత 35 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహకులను ఆయన ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో గాయత్రి మహిళా వాకర్స్ క్లబ్, నల్లకుంట, హ్యాపీ వాకర్స్ క్లబ్, బాగ్ లింగంపల్లి, అవోపా హైదరాబాద్ పాలక వర్గం ప్రతినిధులు పాల్గొన్నారు.

# కౌంటర్ దాఖలు చేయకుంటే ఆందోళనలు ఉధృతం



హైదరాబాద్, ఏప్రిల్ 29: ఫీజు రీయింబర్స్ మెంట్ పై ప్రభుత్వం తక్షణమే కౌంటర్ దాఖలు చేయాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కాచిగూడ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫీజు రీయింబర్స్ మెంట్ అంశంపై ఈ నెల 30న న్యాయస్థానంలో వాదనలు జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు కౌంటర్ దాఖలు చేయకపోవడం సరికాదన్నారు. రాష్ట్రంలో 12 లక్షల 50 వేల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్ మెంట్ పై ఆధారపడి చదువుతున్నట్లు చెప్పారు. పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగానే ప్రభుత్వం నాన్చుడు ధోరణిని ప్రదర్శిస్తోందని విమర్శించారు. కౌంటర్ దాఖలు చేయకపోతే ఈ నెల 30 తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున బీసీ విద్యార్థి ఉద్యమాలు చేపడుతామని రాజేందర్ పటేల్ గౌడ్ హెచ్చరించారు.

# "సమర్థ" శిక్షణా శిబిరం సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

## - సేవాదళ్ పాత్ర కీలకమని పిలుపు



హైదరాబాద్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సమర్థ" శిక్షణా శిబిరాన్ని రాష్ట్ర ప్రొహిబిషన్ & ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిబిరంలో రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ సభ్యులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సేవాదళ్ అనేది దేశసేవ, ప్రజాసేవకు అంకితమైన క్రమశిక్షణ గల సంస్థగా నిలిచిందని అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుంచే సేవాదళ్ వాలంటీర్లు అహింసా మార్గంలో పోరాటాలకు బలమైన మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు. ప్రస్తుత కాలంలో రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కాపాడటంలో సేవాదళ్ పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు.

ప్రతి పోలింగ్ బూత్‌లో కనీసం 10 మంది సేవాదళ్ కార్యకర్తలు ఉండాలని, గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సంస్థాగత బలం పెంచాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పేదలు, రైతులు, యువత, మహిళల కోసం ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు. సేవాదళ్ కార్యకర్తలు కేవలం సభలకే పరిమితం కాకుండా ప్రజల మధ్య నివసిస్తూ సేవ చేయాలని, సామాజిక చైతన్యం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని మంత్రి సూచించారు. నిస్వార్థంగా పనిచేసే సేవాదళ్ నాయకులకు భవిష్యత్తులో నామినేటెడ్ పదవులు కల్పించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, "సమర్థ" శిబిరం ద్వారా నాయకత్వ నైపుణ్యం, సంస్థాగత బలం, ప్రజా కమ్యూనికేషన్ సామర్థ్యాలను పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. సేవాదళ్ చరిత్ర, కాంగ్రెస్ సిద్ధాంతం, రాజ్యాంగ విలువలు, సోషల్ మీడియా అవగాహన వంటి అంశాలపై శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఈ శిక్షణా శిబిరం ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు కొనసాగనుండగా, రాష్ట్రవ్యాప్తంగా సేవాదళ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సేవాదళ్ వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్‌క స్వాగతం

## -- భరత్ నగర్ సమస్యలపై వినతి

కూకట్ పల్లి; ఏప్రిల్ 29(వాయిస్ టుడే): కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో మూసాపేట్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులును భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్ నగర్ కాలనీకి సంబంధించిన పలు కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా అంతర్గత రోడ్ల దుస్థితి శానిటేషన్ లోపాలు, దోమల పెరుగుదల, పార్క్‌లో ఉన్న ఓపెన్ జిమ్ మరమ్మత్తులు వంటి స్థానిక వాసి జగదీష్‌తో కలిసి ఈ సమస్యలను వివరంగా వివరించారు. భరత్ నగర్ చరిత్ర & ప్రాముఖ్యతను భరత్ నగర్ కాలనీ 1978లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. పేద మరియు మధ్యతరగతి ప్రజల కోసం నిర్మించిన ఈ కాలనీలో ఈ ఎస్ డబ్ల్యూ, ఎల్ఐసి, ఎం ఐ జి, హెచ్ఐజి కేటగిరీలకు చెందిన సుమారు 1900 ఇళ్లు ప్రైవేట్ గృహాలు మహేశ్వరి నగర్, శక్తి నగర్, జేపీ నగర్, ఎస్పి నగర్ వంటి అనుబంధ బస్తీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాలనీలో ఇరుకైన రోడ్లు, ప్రధాన దారి సమస్యలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని తెలిపారు. డిప్యూటీ కమిషనర్ స్వయంగా కాలనీకి వచ్చి పాదయాత్ర ద్వారా పరిస్థితులను పరిశీలించి, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కొత్త బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులుకు అభినందనలు తెలుపుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.



# గద్దర్ స్మృతి వనానికి భూమిపూజ

అల్వాల్: వెంకటాపురంలోని మహాబోధి విద్యాలయం ప్రాంగణంలో నిర్మించనున్న స్మృతి వనానికి గద్దర్ సతీమణి విమల, తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్మన్ డాక్టర్ జీవీ వెన్నెల, కుమారుడు సూర్యకిరణ్‌లు బుధవారం భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గద్దర్ సమాధి ప్రాంతాన్ని గ్యానకళా స్మృతి వనానిగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ విద్యానికేతన్ ట్రస్ట్, మహాబోధి విద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# 'ఏటీఎం' బద్దలు కొడుతూ.. చిక్కిన దొంగ

ఫిల్మ్‌నగర్: ఏటీఎంను బద్దలుకొట్టి నగదు దోచుకెళ్లాలని ప్రయత్నించిన వ్యక్తిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. నిజామాబాద్ జిల్లా బోధన్‌కు చెందిన వేణుస్వామి కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వలసవచ్చి జూబ్లీహిల్స్‌లో నివసిస్తున్నాడు. సులువుగా డబ్బు సంపాదించాలని పథకం వేసుకుని జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంకుకు ఎదురుగా ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంను టార్గెట్ చేశాడు. బుధవారం తెల్లవారుజామున సుమారు 2 గంటలకు కర్ర, ఇనుప పరికరాలతో ఏటీఎం బాక్స్‌ను ధ్వంసం చేస్తూ నగదు దోచుకోవడానికి యత్నించాడు. ఈ క్రమంలో ఏటీఎంలోని అలారం ఒక్కసారిగా మోగింది. అప్రమత్తమైన అక్కడి సిబ్బంది, స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు.. పారిపోవడానికి ప్రయత్నించిన వేణుస్వామిని పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు.

# మే 6న వరంగల్‌లో బీఆర్ఎస్ రైతు సభ

## కేటీఆర్ ఆదేశాల మేరకు సభ నిర్వహణ

## హనుమకొండలో స్థలాల పరిశీలన చేసిన ప్రముఖులు



హనుమకొండ,వాయిస్ టుడే: వరంగల్‌లో మే 6న నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ రైతు సభకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు బుధవారం హనుమకొండలోని కేడీసీ,కుడా,ఆర్ట్స్ కళాశాల మైదానాలను పరిశీలించారు. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఈ సభ నిర్వహణకు నిర్ణయం తీసుకున్నట్లు నేతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ పేరిట చేసిన వాగ్దానాలను గుర్తుచేసే లక్ష్యంతో ఈ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని, మూడు సంవత్సరాలు గడిచినా డిక్లరేషన్ అమలు కాలేదని విమర్శించారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని అన్నారు. మాజీ మంత్రి తాటికొండ రాజయ్య కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. రుణమాఫీ, రైతుబంధు, పంట కొనుగోళ్లలో విఫలమైందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కూడా కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టేందుకు వరంగల్‌లోనే భారీ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు,మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య,దాస్యం వినయ్ భాస్కర్,మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్,బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# కష్టపడితేనే ఉన్నత స్థానాలు

## ఎస్ఆర్ఎఫ్ పురస్కారాల ప్రదానోత్సవంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



రాయదుర్గం: కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోగలమని, మారుమూల గ్రామంలో జన్మించిన తాను శ్రమించి పనిచేయడం వల్లే దేశంలో రెండో అత్యున్నత రాజ్యాంగ పదవిని పొందానని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. మాదాపూర్ శిల్పకళా వేదికలో శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ (ఎస్ఆర్ఎఫ్) పురస్కారాల ప్రదానోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పలువురికి పురస్కారాలు అందజేసి మాట్లాడారు. బాల్యం నుంచే చిన్నారులు.. పెద్దలను గౌరవించడం, సమయపాలన, క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలన్నారు. ఇష్టమైన పనిలో కష్టపడితే విజయం తథ్యమన్నారు. జంక్ ఫుడ్ కాకుండా పోషకాహారం తీసుకోవాలన్నారు. మిల్లెట్స్ తింటే బుల్లెట్‌లా మారుతారని చమత్కరించారు. ఎస్ఆర్ఎఫ్ 24 ఏళ్లుగా సామాజిక, విద్య రంగంలో సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆదర్శనీయమన్నారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేస్తే తప్పక ఫలితం ఉంటుందన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. పదో తరగతితో చదువు ఆపేసిన తాను.. విద్యపై ఉన్న ఆసక్తితో ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం, పీహెచ్‌డీ పూర్తి చేశానని గుర్తు చేసుకున్నారు. మంత్రి కొండా సురేఖ, ఎస్ఆర్ఎఫ్ అధ్యక్షుడు తుమ్మ అమరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పురస్కార గ్రహీతలు..: రాష్ట్ర మంత్రి సీతక్క, బాల్యంలోనే చెస్‌లో ప్రతిభ చాటుతున్న, మంత్రి కొండా సురేఖ మనవడు శ్రేయాన్ష్ మురళీకృష్ణ, ఎన్ఐటీ డైరెక్టర్ రమణ, రక్తదానం కోసం ఉచిత యాప్ అందిస్తున్న డా.యలమంచిలి జగదీశ్ బాబు, సామాజిక కార్యకర్త అన్నం శ్రీనివాస్, ఖాజీపేట ఏసీపీ పింగలి ప్రశాంత్‌రెడ్డి, జర్నలిస్ట్ వెంకటనారాయణ, డాక్టర్ సింధూర రెడ్డి అవార్డు అందుకున్న వారిలో ఉన్నారు.





# హనుమకొండ గాంధీ నగర్ లో భక్తి, ఐక్యత, సంస్కృతి కలిసిన హిందూ ధర్మ సమ్మేళనం

**ముఖ్య అతిథిగా అధ్యక్షులు, ఛత్రపతి శివాజీ యువసేన, భాగ్యనగర్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త శ్రీశ్రీశ్రీ బైలూరి యోగేష్ ప్రభు గురూజీ**

**వేలాదిగా తరలివచ్చిన హిందూ ధర్మ పరిరక్షకులు**

**భారీ జనసంద్రం మధ్య హిందూ ధర్మ సమ్మేళనం విజయవంతం**

హనుమకొండ, ఏప్రిల్ 29: భక్తి భావం, హిందూ సమాజ ఐక్యత, భారతీయ సంస్కృతి వైభవం ప్రతిబింబించేలా నిర్వహించిన హిందూ ధర్మ సమ్మేళనం హనుమకొండలో అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం హనుమకొండ గాంధీ నగర్ లోని జై శ్రీరాం జంక్షన్ వద్ద హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమం హిందూ ధర్మ సమ్మేళన సమితి అధ్యక్షులు డాక్టర్ అలగటి సమ్మిరెడ్డి అధ్యక్షతన హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమం శోభాయమానంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీశ్రీశ్రీ బైలూరి యోగేష్ ప్రభు గురూజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగేష్ ప్రభు గురూజీకి కరతాళ ధ్వనుల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన లిఆధ్యాత్మిక సమావేశంలో యోగేష్ ప్రభు గురూజీ మాట్లాడుతూ..లి భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం ప్రపంచానికి మార్గదర్శకమని అన్నారు. హిందూ ధర్మంలో ఉన్న విలువలు, నైతికత, సేవాభావం, కుటుంబ వ్యవస్థ, ప్రకృతి పట్ల గౌరవం వంటి అంశాలు సమాజాన్ని సుస్థిరంగా నిలబెడతాయని పేర్కొన్నారు.

ప్రస్తుత కాలంలో యువత భారతీయ సంప్రదాయాలను, సంస్కృతిని, వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులలోని జ్ఞానాన్ని తెలుసుకొని ఆచరించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు ధర్మబోధ అవసరమని, ప్రతి ఇంట్లో సనాతన విలువలు పెంపొందించాలని అన్నారు. హిందూ ధర్మం ఎప్పుడూ మానవత్వాన్ని, ప్రేమను, సహనాన్ని బోధిస్తుందని తెలిపారు. సమాజంలో పెరుగుతున్న అసహనం, అనైతికత, కుటుంబ బంధాల బలహీనత వంటి సమస్యలకు ఆధ్యాత్మికతే పరిష్కారమని గురూజీ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నిత్య ప్రార్థన, ధ్యానం, యోగా, సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు సమాజానికి ఉపయోగపడగలరని చెప్పారు. హిందూ దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాకుండా సంస్కృతి కేంద్రాలుగా, సేవా కేంద్రాలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ధర్మాన్ని కాపాడటం అంటే కేవలం ఆచారాలు పాటించడం మాత్రమే కాకుండా, సత్యం, నీతి, కరుణ, పరస్పర గౌరవం పాటించడమని స్పష్టం చేశారు.

దేశ సమగ్రత, సంస్కృతి పరిరక్షణ, యువతలో దేశభక్తి పెంపొందించడంలో హిందూ ధర్మం కీలక పాత్ర పోషిస్తుందని గురూజీ అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. హిందూ ధర్మ సమ్మేళన సమితి అధ్యక్షులు డాక్టర్ అలగటి సమ్మిరెడ్డి వ్యాఖ్యలు హిందూ ధర్మం ఎప్పుడూ మానవత్వాన్ని, ప్రేమను, పరస్పర గౌరవాన్ని బోధిస్తుందని, సమాజంలో శాంతి నెలకొనాలంటే ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రతి ఇంట్లో సంస్కారవంతమైన వాతావరణం ఏర్పడితేనే సమాజం సుసంపన్నంగా మారుతుందని తెలిపారు. హిందూ ధర్మ సమ్మేళనం ద్వారా పండితులు, ఆధ్యాత్మికవేత్తలు, సామాజిక నాయకులు ఒకే వేదికపైకి వచ్చి ధర్మ పరిరక్షణకు కార్యాచరణ రూపొందించడం సంతోషకరమని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించి యువతను ధార్మిక మార్గంలో నడిపించాలని పిలుపునిచ్చారు.

సీనియర్ అడ్వకేట్, హన్మకొండ జిల్లా డిప్యూటి డిఫెన్స్ కౌన్సిల్, రాష్ట్ర సేవికా సమితి జిల్లా కార్య నిర్వాహకురాలు వ్యాఖ్యలు.. హిందూ ధర్మం భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పునాది అని పేర్కొన్నారు. సనాతన ధర్మం మానవాళికి సత్యం, ధర్మం, సేవ, కరుణ, సహనం వంటి ఉన్నత విలువలను బోధించిందని అన్నారు. హిందూ ధర్మ సమ్మేళనం నిర్వహణ ద్వారా సమాజంలో ధార్మిక చైతన్యం పెంపొందించడంతో పాటు యువతలో సంస్కృతి పట్ల అవగాహన కల్పించవచ్చని తెలిపారు. ఆధునిక కాలంలో మన మూలాలను మరవకుండా సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రత్యేకంగా మహిళలు కుటుంబ వ్యవస్థను నిలబెట్టే శక్తిగా ఉన్నారని, ఇంటి నుంచి సంస్కారవంతమైన సమాజ నిర్మాణం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మహిళలు ధార్మిక, సామాజిక, సేవా కార్యక్రమాలలో ముందుండి సమాజానికి మార్గనిర్దేశం చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, వరంగల్ విభాగ్ ప్రచారక్ ప్రధాన వక్త కడమంచి విఘ్నేష్ వ్యాఖ్యలు.. హిందూ ధర్మం భారతీయ సంస్కృతికి, జాతీయ చైతన్యానికి మూలాధారమని పేర్కొన్నారు. సనాతన ధర్మం వేల సంవత్సరాలుగా ప్రపంచానికి శాంతి, సహనం, సేవాభావం, మానవతా విలువలను అందించిందని అన్నారు. ప్రస్తుత కాలంలో హిందూ సమాజం ఐక్యంగా నిలిచి ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. హిందూ ధర్మ సమ్మేళనం వంటి కార్యక్రమాలు సమాజంలో చైతన్యం కలిగించడమే కాకుండా యువతలో దేశభక్తి, సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శమని పేర్కొంటూ, వాటిని కాపాడి భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి హిందువు బాధ్యత అని అన్నారు. అంతకు ముందు హిందూ ధర్మ సమ్మేళన వేదికపై సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమనంతరం యోగేష్ ప్రభు గురూజీ తో పాటు వక్తలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ప్రధాన కార్యదర్శి దుగ్యాల వేణుగోపాలరావు, నిర్వహణ కార్యదర్శి చిట్టి రెడ్డి తిరుపతిరెడ్డి, ఆయా కాలనీల అధ్యక్షులు చెఱుకు వెంకట రాజిరెడ్డి, మందల కృష్ణారెడ్డి, వీరమనేని సోమేశ్వరరావు, పల్లెపాటి సమ్మిరెడ్డి, తోట సమ్మయ్య, దేవి రెడ్డి అంజిరెడ్డి, బోద్దిరెడ్డి గోపాల్ రెడ్డి, జోగు మూర్తి, కోశాధికారి మాడిశెట్టి వీరేందర్, ఆయా కాలనీల ఉపాధ్యక్షులు చింతా శ్రీనివాస్ రావు, కన్నెబోయిన బుచ్చయ్య, చాతరబోయిన వెంకన్న యాదవ్, పత్తి దేవేందర్ రెడ్డి, సుధాకర్ స్వామి, కొలను వెంకటరాజిరెడ్డి, మంద సర్వోత్తమ్ రెడ్డి, కర్ర శ్రీనివాస్ రెడ్డి, పూజారి మనోజ్ కుమార్ గౌడ్, ఎర్ర రాజిరెడ్డి, నోముల మల్లారెడ్డి, ఈగ రాజుకుమార్, వైద్యుల రామ్ రెడ్డి, వెలిశెట్టి వెంకటాద్రి, కార్యదర్శులు బూర రాంచందర్, పాలవలస వెంకటరమణ, ఎండవెల్లి కిషన్ రెడ్డి, తోకల జయపాల్ రెడ్డి, నాగపురి సమ్మయ్య, కందుల సమ్మయ్య, మండల కనకయ్య, తోకల జనార్దన్ రెడ్డి, జాగరణ సమితి నాయకులు, కార్యవర్గ సభ్యులు, మహిళా సమితి నాయకురాళ్ళు, మేదర సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరుట్ల రమేష్, ఆయా కాలనీవాసులు, మహిళా మణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మేడే పోరాట స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం

### ఎం హరిత ఐ ఫ్ టి యూ జిల్లా ప్రధాన కార్యదర్శి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 29: చికాగో అమరవీరుల మేడే స్ఫూర్తి తో కార్మికులకు నష్టం చేసే లేబర్ కొడ్స్ రద్దుకై పోరాడుదాం అని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఫ్ టి యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. హరిత పిలుపునిచ్చారు. బుధవారం నిర్మల్ జిల్లా బైంసా శివాజీ, దేగాం ఠాకూర్,ముధోల్ శివాజీ, చార్ బాయి బీడీ సెంటర్స్ లలో మే డే పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రమకు తగ్గ వేతనాలు, పని పరిస్థితుల మెరుగుదల, పనిగంటలను తగ్గింపులకై కార్మిక వర్గం పోరాడిందని, మే ఒకటి 1886న అమెరికాలోని చికాగో లో 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ కార్మికులు నిరసనలు, ఆందోళనలు చేపట్టారని, పెట్టుబడిదారి వర్గం ఈ శాంతియుత ప్రదర్శనలపై కాల్పులు జరిపిందని, కార్మికులు తూటాలకు బలయ్యారని తిరుగుబాటు నాయకులను ఉరితీసారని కేసులు పెట్టి తీవ్ర అణిచివేతకు పాల్పడి జైలు శిక్షలు విధించారనీ, ఈ కార్మికుల బలిదానాల రక్త దర్పణులతో మే డే చరిత్ర లో నిలిచిపోయిందని అన్నారు. బీడీ పరిశ్రమను నాశనం చేసే సి ఓ టీ పి ఎ (కోట్ప )చట్టాన్ని రద్దు చేయాలనీ, కనీస పెన్షన్ 9 వేలు ఇవ్వాలని, బీడి పరిశ్రమ లో పని చేస్తున్న కార్మికులందరికి జీవన భృతి చేయూత పెన్షన్, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేసారు. కార్పొరేట్ పెట్టుబడి దారులకు కార్మికుల రక్తాన్ని ధరబోసే చట్టాలను కేంద్రం చేస్తూ, కార్మికులను బానిసలుగా మారుస్తున్నదని, లేబర్ కోడ్స్ రద్దుకై పోరాటాన్ని ఉధృతం చేయండి అనే పిలుపుతో 140 వ మే డే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భోజన్న, నాగమణి, నవీన్, గంగాధర్, దేవకీ, రాజేశ్వర్, భూమన్న, రాజు, దేవన్న, లక్ష్మన్, ముత్యం, బేబీ, లక్ష్మి, విజయ, మల్లేష్, రాము, గంగాధర్, వనిత, సత్యనారాయణ, సురేఖ, గీత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన పాత తర్లపాడ్ సర్పంచ్, ఉపసర్పంచ్

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 29:ఖానాపూర్ : ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన పాత తర్లపాడ్ సర్పంచ్ , ఉపసర్పంచ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు , నియోజకవర్గంలో ఎమ్మెల్యే అబివృద్ధికి ఆకర్షితులై పార్టీ లోకి వచ్చాం అని సర్పంచ్ అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ మరియు ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని , ప్రభుత్వం పై బురద చల్లుతున్న వారికి ప్రభుత్యం పని తీరును చెప్తూ వారి విమర్శలను తిప్పి కొట్టాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పతకాలను గ్రామాల్లో ప్రజలకు వివరిస్తూ పార్టీకి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నిమ్మల్ రమేష్ , కాంగ్రెస్ నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో నిర్మల్ మూడో స్థానం



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 29: నిర్మల్ జిల్లా పదవ తరగతి వార్షిక ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో నిలిచిందని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన మంగళవారం తెలిపారు. మొత్తం 9743 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా98.96 శాతం ఉత్తీర్ణత సాధించారు. అడ్వాన్సడ్ సప్లమెంటరీ ఫీజు చెల్లించడానికి ఈనెల 30 నుండి మే 14 వరకు సప్లమెంటరీ పరీక్షలు జూన్ ఐదు నుండి 12 వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## వాడవాడాల "మేడే"ను జరపండి



ఖమ్మం, ఏప్రిల్ 29 ( వాయిస్ టుడే ): మే 1 ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన "మేడే"ను వాడ, వాడాల నిర్వహించాలని, కార్మిక, కర్షక శ్రామిక వర్గాన్ని సంఘటితం చేయాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అమెరికా సామ్రాజ్య వాదులు తమ ఆధిపత్యం కోసం ఇరాన్ పై సాగిస్తున్న యుద్ధో న్మాదాన్ని టారిఫ్ ల పేరుతో ప్రపంచ దేశాలపై చేస్తున్న వాణిజ్య యుద్ధాన్ని కార్మిక వర్గం ఖండించాలన్నారు. అమెరికా ఎన్ని రకాలుగా భారత్ ప్రయోజనాలను, దాని సార్వభౌమధికారాన్ని ఎంతగా అవమానించిన, దెబ్బతీసిన నోరు మెదపకుండా లొంగుబాటును ప్రదర్శించి, మన జాతీయతను ట్రంప్ కు తాకట్టు పెట్టిన బీజీపీ -మోదీ ప్రభుత్వం వైఖరిని నిరసించాలన్నారు. అనేక త్యాగాలతో, పోరాటాలతో భారత కార్మిక వర్గం సాధించుకున్న చట్టబద్ధ, రాజ్యాంగ బద్ధ హక్కులను కాలరాస్తూ, శ్రామిక వర్గాన్ని కార్పొరేట్ పెట్టుబడి దారులకు, కట్టు బానిసలుగా మార్చే టందుకు తెచ్చిన 4 లేబర్ కోడ్ లను ప్రభుత్వం ఉపసంహారించుకునేలా, కార్మిక వర్గం గళం విప్పాలని అందుకోసం సమరశీల పోరాటాలకు, మేడే రోజున ప్రతినబూనాలని నున్నా పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు, శ్రేణులు, అభిమానులు కార్మిక, కర్షకు లందరూ వీధి,వీధినా ఎర్రజెండాలు ఎగురవేయాలని అరుణమయం చేయాలని పిలుపునిచ్చారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 29: ఖానాపూర్ : ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్ మండలం దంతన్ పల్లి , మరియు కడెం మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ టెంకాయ కొట్టి ,రిబ్బన్ కట్ చేశారు . ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరకే కొనుగోలు చెయ్యాలి , రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ప్రభుత్వం రైతుల కోసం మద్దతు ధరలు తీసుకొచ్చింది ప్రతిఒక్కరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలను ఉపయోగించుకోవాలి, అవగాహన లేని రైతులకు అధికారులు సూచనలు చేయాలి , ప్రజా ప్రభుత్వం రైతుల పట్ల నిబద్ధతతో ఉంది. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్షం అన్నారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎ ఎంసీ చైర్మెన్ భూషణ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ సంచుల బ్లాక్ దందా!

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 29: నిర్మల్ జిల్లాలో మూడు నెలల బియ్యం పంపిణీ ఆసరాగా తీసుకుని కొందరు రేషన్ డీలర్లు గన్ని బ్యాగులు విక్రయానికి తెర లేపారు. ప్రభుత్వానికి అప్పగించాల్సిన ఖాళీ సంచులను రూ.10 నుండి రూ.20 లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నా రు. తాజాగా ఆటోలో తరలిస్తున్న సంచులను గమనించగా వాటి రంగులు మార్చి బహిరంగ మార్కెట్లో రూ 50 వరకు అమ్ముతామని వ్యాపారము చెప్పడం గమనార్హం. అధికారులు అక్రమాలపై విచారణ జరపాల్సిన అవసరం ఉంది.




## గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని గోమాత సంరక్షణ సభ్యులు డిమాండ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 29: నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి లో గోమాత సంరక్షణ సభ్యులు తాసిల్దార్ కు శ్రీకాంత్ గారికి పత్రం అందజేశారు. హిందువులు పవిత్రంగా పూజించే గోమాతను జాతీయ జంతువుల ప్రకటించాలని దేశవ్యాప్తంగా గోహత్యాలను నిషేధించాలని గో సంరక్షణ ప్రతి పౌరుని బాధ్యతగా భావించాలని వారు డిమాండ్ చేశారు. గో హత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని గోవుల అక్రమ రవాణా గోవా దా ఆపడానికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాజేందర్ వల్లపు రాజు సురబ్ సాయి కృష్ణ విజయ్ సాయి కిరణ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో ఉచిత అంబలి పంపిణీ మరియు చలివేంద్రాన్ని ప్రారంభించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 29: వేసవిలో ప్రజలకు ఉపశమనం కొరకు అంబలి మరియు చలివేంద్రాల ఏర్పాటు హర్షణీయం వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ : ఖానాపూర్ మండలంలో బొడ్డు గంగన్న ఎరుపు చేసిన ఉచిత అంబలి పంపిణీ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు రాజుర సత్యం, నిమ్మల్ రమేష్ కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన అంబలి పంపిణీ , చలివెంద్రాలను ప్రారంభించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ . ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి లో మండుతున్న ఎండల నుండి ప్రజల ఉపశమనం కొరకు సామాజిక బాధ్యతతో అంబలి పంపిణీ , మంచి నీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు. తీవ్ర ఎండలో పనుల పైన బయటికి వచ్చి అలసిపోయే ప్రజలకు ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. ప్రతి ఒక్కరు సామాజిక కార్యక్రమాలు చేస్తూ తమ వంతుగా ప్రజలకు అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు , మున్సిపల్ కౌన్సిలర్లు , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వాయిస్
హైదరాబాద్
గురువారం 30 ఏప్రిల్ 2026

# నాగార్జున సాగర్ ప్రభుత్వ మోడల్ హైస్కూల్‌లో నూరు శాతం ఉత్తీర్ణత







నాగార్జున సాగర్, ఏప్రిల్ 29: పైలాన్ కాలనీలోని ప్రభుత్వ ఎస్వీఏఆర్ మోడల్ హైస్కూల్ 2026 ఎస్ఎస్‌సి ఫలితాల్లో అద్భుత విజయాన్ని సాధించిందని పైలాన్ కాలనీ ప్రభుత్వ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపల్ శేషు తెలిపారు. ప్రిన్సిపల్ శేషు తెలిపిన వివరాల ప్రకారంపాఠశాల నుండి పరీక్షకు హాజరైన మొత్తం 52 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100% ఫలితాన్ని అందుకున్నారు. పాఠశాల స్థాయిలో తెలుగు మీడియం విద్యార్థిని ఎ. రమాదేవి 525 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంగ్లీష్ మీడియంలో రామావత్ దత్తు 514 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శేషు మాట్లాడుతూ, “100% ఉత్తీర్ణత సాధించడం వెనుక ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల కఠోర శ్రమ, తల్లిదండ్రుల సహకారం ఉంది. ఈ ఫలితం మా పాఠశాలకు గర్వకారణం” అని అన్నారు. విద్యార్థుల ఈ ఘన విజయం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



## రాజురలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 29: మొక్క జొన్న రైతుల ప్రయోజనార్ధం లోకేశ్వరం మండలం లోని రాజుర గ్రామం లో ఈ రోజు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమ మే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని, గత ప్రభుత్వాలు చేయని రైతు రుణమాఫీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో రాజర గ్రామ సర్పంచ్ ముక్తా గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శనరెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ సుదర్శన్రావ్, ఉపసర్పంచ్ రమేష్, ఆత్మ చైర్మన్ నర్సారెడ్డి, వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ రత్నాకర్ రావ్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## సాయి మెరిట్ హైస్కూల్‌లో విద్య కుసుమాల సందడి: పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత




ముదిగొండ మండలం ఏప్రిల్ 29 వాయిస్ టుడే : ముదిగొండ మండలంలోని కమలాపురం గ్రామంలో విద్యాకుసుమాలు వికసించాయి. స్థానిక సాయి మెరిట్ హై స్కూల్ పదో తరగతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోంది. ఈ ఏడాది పరీక్షలకు హాజరైన 31 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, అత్యుత్తమ మార్కులతో పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు. నూటికి నూరు శాతం ఫలితాలను సాధించడం ద్వారా ఈ పాఠశాల మండలంలోనే ఒక ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. ప్రతిభావంతులైన విద్యార్థుల జాబితాలో బెజవాడ మానస 580 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది. ఆమె అడుగుజాడల్లోనే నడుస్తూ కోయ హేమ 571 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. వీరిద్దరితో పాటు మరో 16 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం గమనార్హం. కేవలం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, అత్యధిక మార్కులతో మెరుగైన ఫలితాలు రావడం పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా నిలుస్తోంది.ఈ విజయోత్సాహంపై పాఠశాల కరస్పాండెంట్ కందుల శంకరయ్య మరియు ప్రధానోపాధ్యాయుడు సూరంపల్లి వెంకటేశ్వర్లు స్పందిస్తూ విద్యార్థుల నిరంతర కృషి, ఉపాధ్యాయుల క్రమశిక్షణతో కూడిన బోధన, తల్లిదండ్రుల సహకారమే ఈ గెలుపుకు పునాదులని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.బోధనలో నిబద్ధతను చాటుతూ విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు నారాయణ, నాగ బిక్షం, ప్రసన్న, శ్రీనివాస్ మరియు సాయి తమ శిష్యుల విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఫలితాల్లో మెరుగైన రికార్డులను సృష్టిస్తున్న సాయి మెరిట్ హై స్కూల్, ఈ ఏడాది కూడా తన విజయ పరంపరను కొనసాగించడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. తల్లిదండ్రులు సైతం తమ బిడ్డల ప్రతిభను చూసి గర్వంగా ఫీల్ అవుతున్నారు.





## పదవ తరగతి ఫలితాలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన డిఏవి పాఠశాల విద్యార్థులు

నాగార్జునసాగర్: ఏప్రిల్ 29 వాయిస్ టుడే : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో టి.యస్ జన్.కో డి ఏ వి హై స్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్ కుమార్ తెలిపారు పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య 35 ( నూరు శాతం ఉత్తీర్ణత )

1. జి . హసిత 576
2. కే.ధరణి 564

ఏ సహస్ర రెడ్డి 561

అద్భుతమైన ప్రతిభను చూపించిన విద్యార్థులను టీజి జెన్కో సి ఈ వి .మంగేష్ కుమార్ గారు, ఓనేను ఎం యస్. ఈ బి.రఘురాంగారు, సి విల్ యస్. ఈ రామకృష్ణ రెడ్డి గారు,ఈ ఈ సత్య శివకుమారు గారు ఎస్ ఏ ఓ శిరీష గారు డి.ఏ.వి. ఏఆర్ ఓ జి ఆర్ కె ప్రసాద్ గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె పవన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. అభినందించారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన చించోడ్ అభిమన్య రెడ్డి

మహబూబ్నగర్ జిల్లా ఏప్రిల్ 29 : జడ్చర్ల /నవాబు పేట్ మండలం పోమాల్ గ్రామానికి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు అనంతరం అదే చెందిన మందుల లక్ష్మయ్య కుమారుడు శ్రీను వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఈ కార్యక్రమంలో టీపీసీసీ కోఆర్డినేటర్ ధారా బాస్కర్ . బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు, మండే శీను, కొల్లూరు రఘు పాల్గొన్నారు.




G.Jessika 541/600


G. Bhanupriya 531/600


A.Anjali 510/600

## పదవ తరగతి ఫలితాల్లో న్యూ లక్ష్మీపురం కస్తూర్బా విద్యార్థినుల జోరు

**98 శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటిన కేజీబీవీ**

**విద్యార్థులను అభినందించిన స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా**

ముదిగొండ మండలం ఏప్రిల్ 29 వాయిస్ టుడే: ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించి తమ సత్తా చాటారు. టాప్ స్కోరర్లుగా జెస్సిక, భానుప్రియ, అంజలి. ఈ పరీక్షల్లో పాఠశాలకు చెందిన జి. జెస్సిక 541 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే జి. భానుప్రియ 531, ఏ.అంజలి 510 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుండి పరీక్షలు రాసిన 48 మంది విద్యార్థినులకు గాను 47 మంది ఉత్తీర్ణులయ్యారు. దీనితో విద్యాలయం మొత్తం మీద 98 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసింది.ఈ అద్భుత విజయంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. ఆమె మాట్లాడుతూ.. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చని ఈ విద్యార్థినులు నిరూపించారని కొనియాడారు. విద్యార్థినుల గెలుపులో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులను కూడా ఆమె ఈ సందర్భంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయని స్థానికులు,మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## షాబాద్ మండలంలో నిర్వహించిన భూ భారతీ

**- భూ సర్వే అవగాహన సదస్సు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య**

చేవెళ్ల...ఏప్రిల్ 29(వాయిస్ టుడే) షాబాద్ మండలంలో ని తీర్మపూర్ గ్రామంలో నిర్వహించిన భూభరతి భూ సర్వే అవగాహన సదస్సులో పాల్గొన్న స్థానిక శాసనసభ్యుడు కాలే యాదయ్య.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, భూముల రీ-సర్వే ద్వారా రైతులకు తమ భూములపై స్పష్టమైన హక్కులు కలుగుతాయని, భూ వివాదాలు తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది

**రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**

**రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికిలి శంకుస్థాపన చేసిన మంత్రి**



మక్తల్ ఏప్రిల్ 29 వాయిస్ టుడే ప్రతినిధి: గ్రామాలు బాగుపడితేనే దేశం బాగుపడుతుందని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. ఇవాళ నారాయణ పేట జిల్లా మక్తల్ మండలం గోలపల్లి నుండి మంథన్ గోడ్ రోడ్డుకు ఒక కోటి యాభై లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన నూతన వంతెన నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో మక్తల్ ను ఎవ్వరూ పట్టించుకోలేదన్నారు. రోడ్లు పెద్దగా ఉంటేనే గ్రామాలకు గౌరవం పెరుగుతుందన్నారు. రోడ్ల విస్తరణలో ఇండ్లు కోల్పోతే వారికి ఇండ్లుమంజూరు చేస్తామని హామీనిచ్చారు. మీ సహకారం ఉంటే గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని మంత్రి సూచించారు. గ్రామాల్లో రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాలు, రాష్ట్రాలు తద్వారా దేశం బాగుపడుతుందని అన్నారు. మక్తల్ ను ఈ రెండున్నర ఏళ్లలో చాలా అభివృద్ధి చేశామన్నారు. గ్రామాలను బాగు చేసుకున్నప్పుడే మనం తెలివిమంతులము అవుతామని అన్నారు.

మక్తల్ కు 220 కేవీ సబ్ స్టేషన్ ను త్వరలోనే తీసుకొస్తామని ఆయన వెల్లడించారు. మక్తల్ లో రోడ్డు విస్తరణకు అడ్డమైతే నా ఇల్లు కూల్చమని ఆదేశించానని గుర్తు మంత్రి చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు గోలపల్లి గ్రామ సర్పంచ్ సూర్యకుమార్, మంథన్ గోడ్ గ్రామ సర్పంచ్ రాజేందర్ గౌడ్,మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు, మార్కెట్ మాజీ జడ్పీటీసీ జి.లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సత్తా చాటిన శంకర్‌పల్లి మోడల్ స్కూల్

చేవెళ్ల...ఏప్రిల్ 29(వాయిస్ టుడే)తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం మధ్యాహ్నం విడుదలయ్యాయి. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో శంకర్‌పల్లిలోని ప్రభుత్వ పీఎం తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు. విద్యార్థిని కటిక అమూల్య 548/600 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా స్నేహప్రియ, రాజేశ్వరి 524/600 మార్కులతో సత్తా చాటారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు 94 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ 93 మంది విద్యార్థులకు గాను 87 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.




## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ విద్యార్థుల ప్రతిభ

వరంగల్ ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 29 : అండర్ రైల్వే గేట్ న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హైస్కూల్ విద్యార్థులు బుధవారం నాడు వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించారని పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ అన్నారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులను అయన అభినందించారు. ఈ సందర్భంగా కోడం శ్రీధర్ మాట్లాడుతూ 29 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి వంద శాతం ఫలితాలలో కరీమాబాదు ప్రాంతంలో విజయకేతనం ఎగరవేశారని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు కోవడం సబిత మాట్లాడుతూ డి.రిషిత 577 ఎం. ప్రకీర్తి 576 కే.ప్రవర్ష 567 ఏం. వెన్నెల 566 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఆమె అన్నారు. నిరంతర కృషి పట్టుదల ద్వారా మాత్రమే ఇలాంటి విజయాలు పునరావృతం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంజేపీ సాగర్ విద్యార్థుల సంచలనం

### 130కి 130 పాస్, 107 మందికి 500 పైనే”

**గురువుల కృషి, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల ఆశీస్సులు = 100% విజయం.**

**ఎం జె పి నాగార్జున సాగర్ అంటే నమ్మకం**




నాగార్జున సాగర్, ఏప్రిల్ 29: వాయిస్ టుడ్ధే మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మహాత్మా జ్యోతిభా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల, నాగార్జున సాగర్ విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు. పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ విద్యా సంవత్సరం పాఠశాల నుండి 130 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాలు సాధించారు. ఇందులో 107 మంది విద్యార్థులు 600 మార్కులకు గాను 500 మార్కులకు పైగా సాధించి విశేష ప్రతిభ చాటారు. పాఠశాల స్థాయిలో విద్యార్థి టి. హనోక్ 567 మార్కులతో ప్రథమ స్థానంలో, మామిడి జశ్వంత్ 566 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ అద్భుత విజయం వెనుక సంస్థ కార్యదర్శి సైదులు నిరంతర పర్యవేక్షణ, మార్గదర్శకత్వం, ఆర్‌సీఓ స్వప్న సహకారం, ప్రోత్సాహం ఉన్నాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. విద్యార్థుల కఠోర శ్రమ, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం సమ్మిళిత కృషి ఫలితంగానే ఈ ఘనత సాధ్యమైందని ఆయన అన్నారు. శతశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రిన్సిపాల్ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులంతా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

# మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**ధాన్యానికి సరిపోను గన్ని సంచులను ప్రభుత్వమే సరఫరా చేయాలి**

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నల్లపు సుధాకర్**



తొర్రూరు, ఏప్రిల్ 29 వాయిస్ టుడే : తొర్రూరులో మొక్కజొన్నల కొనుగోలును వేగవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నల్లపు సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు వ్యవసాయ మార్కెట్లో గత నెల రోజులుగా మొక్కజొన్నలు పోసి కొనుగోలు జరగక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను రైతు సంఘం బృందం సందర్శించడం జరిగింది. అక్కడ ఉన్న రైతులందరినీ అడిగి సమస్యలు తెలుసుకుని వారందరితో మార్కెట్ యార్డులో ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నల్లపు సుధాకర్ హాజరై మాట్లాడుతూ, రైతులు అరుగాలం కష్టం చేసి పండించిన పంటలను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడవలసిన పరిస్థితులు వస్తున్నాయని, ప్రభుత్వాలు మారినా కూడా రైతుల తలరాతలు మారలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేస్తానన్న ప్రభుత్వం సరైనటువంటి వసతులు ధాన్యానికి సరిపోయినటువంటి గణి సంచులు పంపడంలో పూర్తిగా విఫలమైంది. దానివలన రైతులు ఇబ్బందులు పడతా ఉన్నారు. రైతులకు కనీసం నీడ, మంచినీళ్ల సౌకర్యం కూడా లేకపోవడం వల్ల రైతులు ఎండలకు అల్లాడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నెల రోజులు కావస్తున్నా కూడా మొక్కజొన్నలు కాంటాలు అవడం లేదని, రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుల నాదుకోవాలని లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులందరినీ కూడగట్టుకుని పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. అనంతరం మండల తాసిల్దార్ శ్రీనివాస్ గారికి రైతు సంఘం నాయకులు ఫోన్ చేసి విషయాన్ని తెలపడం జరిగింది. రైతుల సమస్య పరిష్కారం కోసం నేను ఉన్నత అధికారులతో మాట్లాడి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వెంటనే పరిష్కారం అయ్యేలా చూస్తావని మండల తాసిల్దార్ శ్రీనివాస్ గారు రైతులకు, సంఘం నాయకులకు ఫోన్లో హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకటరెడ్డి, బొల్లం అశోక్, ఎండి యాకోబు, జమ్ముల శ్రీను, యాకయ్య, అఫ్జల్ బీ ఐలయ్య, కొండ అనిత, వెంకన్న , ఎల్లమ్మ, బాలు, పారపాటి లింగన్న, వడ్లకొండ సుధాకర్, శ్రీను, భానోత్ యాకయ్య, మల్లయ్య, బానోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## నీటి హక్కుల కోసం కీలక పాత్ర పోషించిన ఆర్.విద్యాసాగర్ రావు

**బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్.విద్యాసాగర్ రావు వర్ధంతి**

హనుమకొండ,వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర నీటి హక్కుల కోసం,ప్రాజెక్టుల రూపకల్పనలో ఆర్.విద్యాసాగర్ రావు కీలక పాత్ర పోషించారని మాజీ ఛీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారం తెలంగాణ సాగునీటి రంగ నిపుణులు,జల యోధుడు ఆర్.విద్యాసాగర్ రావు వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో వినయ్ భాస్కర్,మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజయ్య,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు తదితరులు విద్యాసాగర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల సలహాదారుగా సేవలు అందించారని తెలిపారు. తెలంగాణ నీటి హక్కులు తెలంగాణకే దక్కాలని లెక్కలతో సహా పోరాడిన తెలంగాణ గొప్ప మహనీయుడు ఆర్.విద్యాసాగర్ రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,కార్పొరేటర్లు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలి

తొర్రూరు, ఏప్రిల్ 29 వాయిస్ టుడే : చికాగో అమరవీరులు చిందించిన రక్తం ద్వారా సాధించుకున్న కార్మికుల హక్కులను , ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని పోరాడదామని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు.పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని పని స్థల్లాలో మెరుగైన పరిస్థితులు కావాలని ఆయన అన్నారు.పెట్టుబడి దారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన రోజే మేడే 1886 సంవత్సరంలో మే 1న శ్రామిక వర్గం కార్మిక వర్గ పోరాటాల దినంగా పాటించాలని అన్నారు. తొర్రూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద 140వ మేడే గోడ పత్రికను బుధవారం ఆవిష్కరించారు. మేడే కార్మిక నాయకుల త్యాగాలతో రక్తం తో తడిసిన జెండా ఎర్రజెండని సుత్తి కోడవలి జెండాని ఆ కార్మిక జెండా పోరాటపలతమే నన్నారు.ప్రపంచ వ్యాప్తంగకార్మికుల పోరాటాన్ని అమరత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేడు కార్మిక వర్గంపై ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న పని భారానికి పని గంటల పెంపుకు శ్రమదోపిడికి వ్యతిరేకంగా నేడు కార్మిక వర్గం ఉద్యమించాలని ఆయన పిలుపునివ్వడం జరిగింది. నరేంద్ర మోడీ తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా కార్మిక వర్గం మేడే అమరవీరుల స్ఫూర్తితో పోరాటాల నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ తొర్రూరు ఏరియా కమిటీ అధ్యక్షుడు ఎండి షరీఫ్,జిల్లా నాయకులు వేర్పుల మహేందర్, మాచర్ల మురళి,యాకయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, గ్యాస్ కొరత సృష్టిస్తే కఠినచర్యలు



తొర్రూరు, ఏప్రిల్ 29 వాయిస్ టుడే : పెట్రోల్, గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పౌరసరఫరాల శాఖ డీటీ పెనక సత్యనారాయణ తెలిపారు. బుధవారం

డివిజన్ కేంద్రంలోని పలు పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలలో డీసీఐసీ జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్ తో కలిసి పౌర సరపరాల శాఖ డీటీ తనిఖీ చేశారు. బంకుల్లో ఇంధన నిల్వలు, విక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంధనం కోసం వచ్చిన వినియోగదారులతో ముఖాముఖి మాట్లాడి పరిస్థితిపై ఆరా తీశారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రజలకు అవసరమైన మేరకు ఇంధన సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు అపోహలకు లోనుకావద్దని, పెట్రోల్ బంకుల్లో సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే ఆయిల్ కంపెనీ వారిని సంప్రదించి స్టాక్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గ్యాస్ కృత్రిమ కొరత సృష్టించవద్దని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో వినియోగదారులకు గ్యాస్ సరఫరా చేయాలన్నారు. వినియోగదారులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**దళారుల దందాకు చెక్ , రైతులకు న్యాయం జరిగే కొత్త దారి**

**- మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం**



జమ్మికుంట ఏప్రిల్ 29 (వాయిస్ టుడే): పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ పత్తి మార్కెట్ యార్డులో రైతుల ప్రయోజనాలను కాపాడే దిశగా కీలక అడుగు పడింది. మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం కావడం రైతుల్లో ఆశలను రెట్టింపు చేసింది. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ఘాటుగా స్పందిస్తూ, "ఇప్పటి వరకు దళారుల చేతిలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇకపై ఆ పరిస్థితి ఉండదు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతులకు నేరుగా అందేలా మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం" అని స్పష్టం చేశారు. రైతులు తమ పంటను దళారులకు అమ్మి నష్టపోవడం మానుకుని, నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి అమ్ముకోవాలని చైర్మన్ పిలుపునిచ్చారు. మధ్యవర్తుల మోసాలకు బలి కాకుండా, పారదర్శక వ్యవస్థలో తమ పంటను విక్రయిస్తే రైతులకు సరైన ధర లభిస్తుందని వివరించారు. మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు తక్షణ చెల్లింపులు, సరైన తూకం, పారదర్శక విధానం అమలు చేస్తామని తెలిపారు. రైతుల కష్టానికి తగిన గౌరవం ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇకపై మార్కెట్‌లో ఎలాంటి అక్రమాలు, అవినీతి, దళారుల దౌర్జన్యాలను సహించబోమని హెచ్చరించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సదానందం, పాష, రాజేశ్వరరావు, కందాల తిరుపతి, హమాలి సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, సెంటర్ ఇన్చార్జి ఎగిత అశోక్, అర్థిదారులు, ఖరీదారులు, గుమస్తాలు, హమాలీలు, రైతులు మరియు ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులకు మద్దతుగా ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుందని అందరూ అభిప్రాయపడ్డారు.

## ఎస్సెస్సి పరీక్షలో ఎలగందల్ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

కరీంనగర్ రూరల్,ఏప్రిల్ 29(వాయిస్ టుడే):మార్చి నెలలో జరిగిన ఎస్సెస్సి వార్షిక పరీక్షలో ఎలగందల్ మోడల్ స్కూల్ స్టూడెంట్స్ కట్ల సహస్ర 571,కుల్ల సాత్విక్ 571మార్కులు సాధించారు. స్కూల్ టాపర్స్ ని మరియు100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులనుఎంఈవో ఆనందం, ప్రిన్సిపల్ కొడిమ్యాల శ్రీనివాస్ మరియు ఉపాద్యాయ బృందం అభినందించారు.







## మాటలు కాదు.. చేతల్లోనే అభివృద్ధి

**రూ.1.60 కోట్ల పనులకు శ్రీకారం**

**సమస్యాత్మక ప్రాంతాలపై ఫోకస్..దశల వారీగా పరిష్కారాలు**

**ప్రతి కాలనీ అభివృద్ధే లక్ష్యం:ఎమ్మెల్యే నాయిని**

హనుమకొండ,వాయిస్ టుడే:లి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని,సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారాలు అందిస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం 31వ మరియు 51వ డివిజన్‌లలో 1.60 కోట్ల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు,సైడ్ డ్రైనేజీలు,కల్వర్ట్ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు యాదవ్,మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వర్ రావు లతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్రలో గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో తీసుకుని,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దశల వారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో స్థానికుల నుండి వచ్చిన వినతులను ఆధారంగా చేసుకుని అభివృద్ధి పనులను అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రారంభించిన ప్రతి పనిని నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని,పనుల నాణ్యతపై రాజీ ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా మాటూరి చందు



వాయిస్ టుడే తొర్రూర్ ఏప్రిల్ 29: జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని విసునూరు గ్రామానికి చెందిన ఆల్ ఫోర్స్ పాఠశాల విద్యార్థి మాటూరి చందు పదవ తరగతి పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షల్లో మటూరి చందు మొత్తం 547 మార్కులు సాధించి, మండలంలోనే మొదటి స్థానంలో నిలిచి తన చదివిన ఆల్ ఫోర్ పాఠశాలకు, మాటూరి సోమన్న నాగజ్యోతి తల్లిదండ్రులకు పేరు తెచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులను గ్రామస్తులు మాటూరి చెందు ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిని సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామస్తులు అభినందించారు.



## 10వ తరగతి ఫలితాలలో విజయ డంకా మ్రోగించిన శ్రీ నలంద విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం మరియు సిబ్బంది**

తొర్రూర్ ఏప్రిల్ 29 (వాయిస్ టుడే) : తొర్రూర్ పట్టణం నందలి బీరప్ప నగర్ లో గల శ్రీ నలంద విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో విజయ దుందుభి మ్రోగించారని పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాలలో అఖిల కు 600 మార్కులకు గాను 576 మార్కులు సాధించి తొర్రూరు పట్టణంలో ద్వితీయ స్థానంలో నిలిచారని, మొత్తం 31 మంది విద్యార్థులకు గాను 25 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా మార్కులను సాధించి, 100% ఉత్తీర్ణతను పొందారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, పాఠశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడ్ ఎసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ యాకన్న, సి ఇంచార్జ్ శ్రీనివాస్, 10వ తరగతి ఇన్చార్జ్ రాము, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇన్చార్జి పుష్ప, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి శ్వేతా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

**కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది**

**వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్**

**మే 6న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు మహా సభ**



హనుమకొండ,వాయిస్ టుడే: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. బుధవారం హనుమకొండ హంటర్ రోడ్ క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ 55వ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ రాబోయే గ్రేటర్ వరంగల్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరేలా కార్యకర్తలు కృషి చేయాలని,భవిష్యత్తు బిఆర్ఎస్ పార్టీ దేనని,కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలు,420 హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని విమర్శించారు, గ్రేటర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించి గులాబీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలను కోరారు. కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని అరూరి రమేష్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత-వెంకటేశ్వర్లు,డివిజన్ మాజీ అధ్యక్షులు అటికం రవీందర్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**సభా స్థలం పరిశీలన..**

వరంగల్ నగరంలో మే 6 న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న రైతు మహా సభ నిర్వహించనున్నట్లు అరూరి రమేష్ తెలిపారు. ఇందుకు కావలసిన అనువైన సభాస్థలి కోసం బుధవారం హనుమకొండ లోని కాకతీయ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ మరియు ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం ప్రాంగణాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్,మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజయ్య,మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్,ఎమ్మెల్సీ రవీందర్ రావు,మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి,ముఖ్య నాయకులు,తదితరులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

వాయిస్
హైదరాబాద్
గురువారం 30 ఏప్రిల్ 2026



## అన్నపూర్ణ రిజర్వాయర్ సందర్శన

**అనంతగిరి పోచమ్మ ఆలయంలో**
**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే పూజలు.**

ఇల్లంతకుంట,ఏప్రిల్ 29, (వాయిస్ టుడే): ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ శివారు లోని అన్నపూర్ణ రిజర్వాయర్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే బుధవారం సందర్శించారు. రిజర్వాయర్ సామర్థ్యం, నీటి నిల్వ, తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతక ముందు అనంతగిరి పోచమ్మ దేవాలయాన్ని కలెక్టర్, ఎస్పీ దర్శించు కున్నారు. ఈ సందర్భం గా వారికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయ చరిత్ర, ప్రాముఖ్యత, వివరాలను ఆలయ అధికారులను జిల్లా కలెక్టర్, ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని, పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టేలా పర్యవేక్షణ చేయాలని పంచాయతీ కార్యదర్శికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.




## కులమేదైనా హిందువులంతా ఐక్యంగా ఉండాలి

**సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి**

**ఆరోగ్య భారతి క్షేత్ర సంఘటనా కార్యదర్శి అమ్మీనేనికుమారస్వామి**

కరీంనగర్, ఏప్రిల్ 29(వాయిస్ టుడే): కులమేదైనా హిందువులందరూ ఒకటిగా, ఐక్యంగా ఉండాలని ఆరోగ్య భారతి (తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, కర్ణాటక )క్షేత్ర సంఘటనా కార్యదర్శి అమ్మీనేని కుమారస్వామి పిలుపునిచ్చారు.కరీంనగర్లోని గణేష్ నగర్ బైపాస్ రోడ్ లో గణేష్ నగర్ బస్తి హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో వేల,లక్షల సంవత్సరాల చరిత్ర కలిగిన సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలన్న హిందువులందరూ కులాలకు అతీతంగా ఐక్యం ఉండాలన్నారు. వేద పండితులు,బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని,సాంస్కృతిసాంప్రదాయాలను పరిరక్షించుకోవాలన్నారు.పిల్లలకు విద్యతో పాటు పురాణాలు, రామాయణం,మహాభారతం, భగవతగీతా గ్రంథాలను,నైతిక విలువలను బోదించాలని చెప్పారు. మహిళా వక్త కామారపు మంజుల కుటుంబంలో మహిళలు,బాలికలు మన సాంప్రదాయాలను పాటించాలని కోరారు.లవ్ జిహాద్ బారిన పడకుండా యువతులను రక్షించుకోవాలని,అన్య మతస్తుల నుండి తలెత్తే ప్రమాదాల నుండి హిందువులను రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు సన్మానించారు.ఈ సమ్మేళనంలో కార్పొరేటర్ లు కొలిపాక రమ్యశ్రీ, నలువాలా పుష్పలత,బస్తి హిందూ సమ్మేళనంఅధ్యక్షులు పొన్నం మల్లయ్య గౌడ్,కార్యదర్శి హన్మాండ్ల రాజిరెడ్డి,గణేశనగర్,హనుమాన్ నగర్,తిరుమల నగర్,బాలాజీ నగర్,దోబి వాడ,ఎన్జీవో స్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## మరింత వేగిరంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



మానకొండుర్, ఏప్రిల్ 29(వాయిస్ టుడే): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మరింత వేగిరంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మానకొండూర్ మండలం కొండపలకల గ్రామంలో బొంగోని కవిత-కృష్ణ,బొల్లం ఉమ-శ్రీనివాస్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకుఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పొందిన లబ్ధిదారులు సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇళ్ల నిర్మాణాలు మరింత వేగిరంగా పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇంటి పథకం సొంతింటి కలను సాకారం చేస్తున్నదని,అందుకే ఈ పథకానికి విశేష ఆదరణ లభిస్తున్నదని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ పథకం అమలుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నదని ఆయన చెప్పారు.అంతేకాకుండా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన సమస్యలు సత్వరం పరిష్కరించడం, దశల వారీ బిల్లుల చెల్లింపుల్లో జాప్యాన్ని నివారించడం వంటి సమస్యలతోపాటు రెవెన్యూశాఖకు సంబంధించిన పలు అంశాలపై గురువారం హైదరాబాద్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి సమావేశం జరుగుతుందని, ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులు,ఎంపీలు,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు,ఆయా జిల్లాల కలెక్టర్లు పాల్గొంటారని డాక్టర్ కవ్వంపల్లి వివరించారు.ఈ సమావేశంలో తీసుకునే నిర్ణయాలు లబ్ధిదారులకు మేలు చేకూర్చేవిధంగా ఉంటాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి,కొండపలకల సర్పంచ్ మాడ లక్ష్మి-తిరుపతిరెడ్డి,పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రాములు గౌడ్, పార్టీ నాయకులు తోట శ్రీనివాస్,గడ్డం మార్కండేయ,నాగరాజు,బండి సంపత్,బండి వీరయ్య,పింగళి రవీందర్ రెడ్డి,కోంద్ర సురేష్,ఇర్ఫాన్ పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం

**ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం**



కరీంనగర్, ఏప్రిల్ 29(వాయిస్ టుడే); రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రవల్లి స్వర్ణ మొదటిసారిగా కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా డిసిసి కార్యాలయం, ఇందిరా గార్డెన్స్ లో మహిళా సాధికారతే లక్ష్యంగా కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్,చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజతయ్యారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ రాష్ట్రంలో మహిళలు అని రంగాల్లో ముందు ఉండాలని గొప్ప ఆలోచన చేయడం జరిగింది,2023 అసెంబ్లీ ఎన్నికల్లో నా ధర్మపురి నియోజకవర్గంలో ఏడు మండలాలలో ఒక్కొక్క మండలంలో వెయ్యి మంది మహిళలతో ప్రత్యేకంగా ఎన్నికల ప్రచారం సమావేశాలు నిర్వహించి నన్ను ఈ రోజు ఈ స్థానంలో కూర్చుండబెట్టారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అగ్రనేతలు సోనియా గాంధీ ప్రియాంక గాంధీ దేశవ్యాప్తంగా మహిళలు రాజకీయాలలో రాణించాలని ఉన్నతమైన పదవులు అలంకరించాలని దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి చట్టసభల ద్వారా వారికి అవకాశం కల్పించాలని ఎన్నో ఆలోచనలు చేస్తున్నారు.ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ప్రపంచవ్యాప్తంగా గొప్ప మహిళా నేతగా నేటికీ కీర్తించబడుతున్నారు.ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులను చేయాలని ఆలోచనతో పెట్రోల్ బంక్ యజమానులను,ఆర్టీసీ బస్సు యజమానులను చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద మధ్యతరగతి ఆడపిల్లలు గొప్పగా చదువుకోవాలని ఆలోచనతో ట్రైబల్ వెల్ఫేర్ బీసీ వెల్ఫేర్ మైనారిటీ వెల్ఫేర్ ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ముఖ్యమంత్రి స్థాపించారు.మహిళలందరి ఆశీర్వాదంతో నేడు రాష్ట్రంలో ప్రభుత్వం కొనసాగుతుంది పార్టీ కోసం శ్రమించిన మహిళలకు చట్టసభల్లో అవకాశం తప్పక వస్తుంది.పార్టీ కోసం శ్రమించిన మహిళ కార్యకర్తల జాబితాను సిద్ధం చేసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు అందజేసి వారందరికీ నామినేటెడ్ పదవుల్లో అవకాశం ఇవ్వాలని కోరుతాను అన్నారు.పిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ నిరంకుశత్వ పాలన నుండి మనకు విముక్తి కలిగి రెండున్నర సంవత్సరాలు అవుతుంది.ఆ 10 సంవత్సరాల కాలంలో పడ్డ కష్టనష్టాలు మనందరికీ తెలుసు,ఆ నియంత పాలకు చరమగీతం పాడడానికి మనమంతా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం.ఈ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తూ రేవంత్ రెడ్డి అనే సంక్షేమ పథకాలను మన ముందుకు తెస్తున్నారు.మత రాజకీయాల పేరుతో మనుషులను విడగొట్టి ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్న బిజెపి,ప్రజలంతా ఐకమత్యంగా ఉండాలని అప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన పాదయాత్రలో మనమంతా పాల్గొన్నాము.నాడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 73 74 సంస్కరణల ద్వారా మహిళలకు పంచాయతీలలో అవకాశం కల్పించారు.ప్రతి మహిళ కార్యకర్త క్షేత్రస్థాయిలో వెళ్లి మన కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి అన్నారు.చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మెడిపల్లి సత్యం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలే మొదటి ప్రాధాన్యతగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం కల్పించాము.ఈ దేశానికి మొట్టమొదటి ప్రధాన మంత్రిగా ఇందిరాగాంధీకి అవకాశం కల్పించింది కాంగ్రెస్ పార్టీ,ఈ దేశంలో మహిళకు రాష్ట్రపతిగా మహిళకు అవకాశం కల్పించింది కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని చరిత్రలో ఎవరు మరువకూడదు,స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ పార్టీ,చట్టసభల్లో మహిళలకు 33 శాతంరిజర్వేషన్లు కల్పించాలని నాడు యూపీఏ ప్రభుత్వ హయాంలో సోమినియా గాంధీ పార్లమెంటులో బిల్లు పాస్ చేయించారు.నేడు ఎన్డిఏ ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పుడు మహిళల పట్ల ముసలి కన్నీరు కారుస్తున్నారు.మహిళా బిల్లు పెట్టాలని మేము మద్దతు ఇస్తామని రాహుల్ గాంధీ ఎన్నిసార్లు కోరిన ఏదో విధంగా ఆ బిల్లు వీగిపోయేటట్లుగా ఏదో ఒక లింకు పెడుతూ మహిళా బిల్లుకు అడ్డుపడుతున్నారు.ఇలాంటి కుట్ర చేస్తున్న బిజెపిని మహిళలు ఎవరు క్షమించరాదని తెలియజేస్తున్నాను.ఈరోజు మన రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు లక్ష కోట్ల రూపాయల రుణాలు ఇస్తూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తుంది,దేశంలో మొట్టమొదటిసారి ఈ రాష్ట్రంలో మహిళా యూనివర్సిటీ స్థాపించిన ఘనత కూడా మన ప్రభుత్వానికి దక్కింది,భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందజేయబడతాయి.మరొకసారి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే తప్పకుండా మహిళల ఆశీర్వాదం కావాలని అన్నారు.ఈ సమావేశంలో ధర్మపురి మున్సిపల్ చైర్పర్సన్ మహాలక్ష్మి,సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత,చర్ల పద్మ, కరీంనగర్ నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి, నాయకురాలు పూదరి రేణుక గౌడ్,పడిశెట్టి వసంత లక్ష్మి,చంద్రకళ సిరిపురం లావణ్య, హసీనా,రాచర్ల పద్మ,కరీంనగర్ జిల్లాకు చెందిన జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ సభ్యులు మహిళా మున్సిపల్ చైర్ పర్సన్లు,మార్కెట్ కమిటీ మహిళా చైర్ పర్సన్లు, మహిళాసర్పంచులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు,మహిళా కాంగ్రెస్ ముఖ్య నేతలు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి ఫలితాల్లో శిశుమందిర్ విద్యార్థుల ప్రభంజనం



కరీంనగర్,ఏప్రిల్ 29(వాయిస్ టుడే): స్థానిక శ్రీ సరస్వతి శిశుమందిర్ హై స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) విద్యార్థులు ఎస్సెస్సీ 2026 పరీక్షల్లో అద్భుత విజయాన్ని సాధించారు.ఈ సంవత్సరం మొత్తం 44 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణులై 100శాతం ఫలితాలను నమోదు చేశారు. ఇందులో 16 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం విశేషం. ముఖ్యంగా ఉమ్మారెడ్డి నిశ్విత 570 మార్కులతో స్కూల్ టాప్ స్కోరర్గా నిలిచి ప్రతిభ చాటుకుంది.ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆచార్యులు మరియు పాఠశాల సిబ్బందిని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్,ఇంజనీర్ కోల అన్నారెడ్డి,డాక్టర్ చక్రవర్తుల రమణచారి,ఎలగందుల సత్యనారాయణ, మెచినేని దేవేందర్ రావు,గట్టు శ్రీనివాస్, కొత్తూరు ముకుందం,డాక్టర్ ఎలాగందుల శ్రీనివాస్ పులాల శ్యామ్,తాటి రాజేశ్వర్ రావు,రాపర్తి శ్రీనివాస్, నడిపెల్లి దీన్ దయాల్,అప్పిడి వకుల దేవి,కమిటీ సభ్యులు అభినందించారు.



## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఏప్రిల్ 29, (వాయిస్ టుడే); వేములవాడ రూరల్ మండలం జయవరం, మల్లారం, హనుమాజీపేట, బాలరాజు పల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా అనేక మంది నిరాశ్రయులకు సొంత ఇల్లు నిర్మాణం చేసుకోవడం ఆనందకరమని ఆయన అన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## పోలీస్ కమిషనర్ గౌస్ అలం



హుజురాబాద్ ఏప్రిల్ 29 (వాయిస్ టుడే): శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి జ్ఞాపకార్థం నిర్మించిన బ్యారక్ సిబ్బందికి స్ఫూర్తినిస్తుందని పోలీస్ కమిషనర్ గౌస్ అలాం పేర్కొన్నారు. బుధవారం హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మించిన 'పోలీస్ అమరవీరుల స్మారక బ్యారెక్' ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మీడియాతో మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల గౌరవార్థం ఈ బ్యారక్ను నిర్మించినట్లు తెలిపారు. అత్యంత తక్కువ సమయంలో నాణ్యమైన వసతులతో దీనిని పూర్తి చేశామన్నారు. పోలీస్ సిబ్బంది వసతి, సంక్షేమానికి ఈ భవనం ఎంతగానో దోహదపడుతుందని ఆకాంక్షించారు. నిర్మాణంలో చొరవ చూపిన హుజూరాబాద్ ఏసీపీ మాధవి, టౌన్ ఎస్హెచ్ఓ కరుణాకర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

**సొంత భవనాల్లోకి పోలీస్ స్టేషన్లు:** అద్దె భవనాల్లో కొనసాగుతున్న పోలీస్ స్టేషన్ల నిర్మాణంపై దృష్టి పెట్టామని, ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని సీపీ వెల్లడించారు. ఇప్పటికే స్థల సేకరణ పూర్తయిందని, త్వరలోనే శాంతిభద్రతల కోసం అత్యాధునిక పోలీస్ భవనాల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.

**ట్రాఫిక్ సమస్యపై స్పష్టత:** హుజురాబాద్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు హోంగార్డులతో తాత్కాలిక ఏర్పాట్లు చేశామని సీపీ తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రతిపాదనలు లేవని, కొత్త హైవే నిర్మాణం పూర్తయిన తర్వాత ట్రాఫిక్ రద్దీని బట్టి తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, సీఐలు కరుణాకర్, బొల్ల బత్తిని శ్రీనివాస్, రామకృష్ణ గౌడ్, హుజురాబాద్ సబ్ డివిజన్ లోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**